


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 18-09-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 09 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రధాని మోదీకి సీఎం వైఎస్ జగన్ శుభాకాంక్షలు



అమరావతి : ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు పురస్కరించుకొని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్విటర్ ద్వారా గురువారం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.' ప్రధాని మోదీజీ మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని.. ఎల్లప్పుడు ఆయురారోగ్యంతో ఉండాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.' అంటూ ట్వీట్ చేశారు. వైఎస్సార్‌సీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రధాని మోదీకి ట్విటర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. 'దేశ సేవకు అంకితమైన మీరు ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. దేశానికి మీలాంటి వ్యక్తి ప్రధానమంత్రిగా ఉండటం మాకు ఆశీర్వాదం.'అంటూ తెలిపారు. ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ గురువారం ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందాలని గవర్నర్ ఆకాంక్షించారు.

## సీఎం జగన్‌ను కలిసిన టీటీడీ చైర్మన్



అమరావతి: శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో చైర్మన్‌తో పాటు టీటీడీ కార్యనిర్వాహక అధికారి (ఈవో) అనిల్ కుమార్ సింఘాల్, అడిషనల్ తరువాయి 2లో..

# సుందరం.. శోభాయమానం

- విద్యుద్దీపాల వెలుగులో వెంకన్న వైభవం
- 19 నుంచి 27వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- కోవిడ్ నిబంధనల మేరకు ఏకాంతంగానే సేవలు



తిరుమల: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల కొండను ముస్తాబు చేస్తున్నారు. ఏడుకొండలను సర్వాంగ సుంద రంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రధాన గోపురంతో పాటు ఇతర ఆలయాలకు మెరుగులు దిద్దారు. మాడవీధులలో శోభాయమానంగా రంగవల్లులు వేయించారు. టీటీడీ గార్డెనింగ్ విభాగం ఆధ్వర్యంలో వివిధ పుష్పాలతో ఆలయ ప్రాకారాలను అలంకరిస్తున్నారు. విద్యుద్దీపాల వెలుగులో తిరుగిరి కాంతులు విరజిమ్మేలా ఏర్పాట్లు చేశారు. ఘాట్‌రోడ్‌కు మరమ్మతులు చేసి పిట్టగోడలకు రంగులు వేస్తున్నారు.



# ఏ దేశంపైనా ఎన్నడూ మనం దాడి చేయలేదు

- భారతీయ పరంపర, సంస్కృతి వసుధైక కుటుంబం
- మన దేశం నుంచి, మన సభ నుంచి ఇలాంటి సందేశం
- ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు



న్యూఢిల్లీ : వేల సంవత్సరాల చరిత్ర కలిగిన భారత్ .. ఎన్నడూ మరో దేశంపై దండయాత్ర చేయలేదని ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు తెలిపారు. వాస్తవాధీన రేఖ వద్ద ఉన్న పరిస్థితిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటన చేసిన తర్వాత వెంకయ్య మాట్లాడారు. భారతీయ పరంపర, సంస్కృతి వసుధైక కుటుంబం అని, సర్వే జనా సుఖినోభవంతో అని మన ఇతిహాసాలు పేర్కొంటాయన్నారు. వేల సంవత్సరాల ఏళ్ల నుంచి మన దేశం .. ఏ దేశంపైనా దాడి చేయలేదన్నారు. అంతర్జాతీయ మీడియాలో భారత్‌పై వస్తున్న దుష్ ప్రచారాలను ఆయన కొట్టిపారేశారు. భారత్‌లో మత బేధాలు ఉన్నట్లు వచ్చిన వార్తలను వెంకయ్య తప్పుపట్టారు. ఓ అంతర్జాతీయ మ్యాగ్జిన్‌లో వచ్చిన కథనాన్ని ఆయన తన మాటల్లో ప్రస్తావించారు. చాలా అనర్థమైన విషయాలను ఆ కథనంలో రాసినట్లు వెంకయ్య తెలిపారు. మన దేశం నుంచి, మన సభ నుంచి ఇలాంటి సందేశం వినిపించారదన్నారు. మన అందరం కలిసి కట్టుగా సైన్యం వెంట ఉన్నామని చైర్మన్ వెంకయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌కు సూచన చేశారు. ఎవరైనా సభ్యులు కానీ, అధికారులు కానీ ఈ అంశం గురించి తరువాయి 2లో..

# పదివేల లేఅవుట్లు గుర్తించాం..



**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఉపాధి హామీ మండలి సమావేశం**

తాడేపల్లి : రాష్ట్రంలో పేదలకు ఇచ్చే స్థలాలకు సంబంధించి పదివేల లేఅవుట్లను గుర్తించామని, ఈ లేఅవుట్లలో ఉపాధి హామీ కింద అవెన్యూ ప్లాంటేషన్ చేస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. పంచాయ తీరాజ్ కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన గురువారం ఉపాధి హామీ మండలి సమావేశం నిర్వహించారు. పీఆర్ అండ్ ఆర్డీ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది, పీఆర్ కమిషనర్ గిరిజా శంకర్, డైరెక్టర్ (ఇజీఎస్) చిన్నతాతయ్య, వాటర్‌షెడ్ డైరెక్టర్ వెంకటరెడ్డి, ఉపాధి తరువాయి 2లో..

# కరోనాతో భాజపా ఎంపీ కన్నుమూత



బెంగళూరు: దేశంలో కరోనా వైరస్ బీభత్సం కొనసాగుతోంది. సామాన్యుడి నుంచి ప్రముఖుల దాకా అందరినీ వణికిస్తున్న ఈ మహమ్మారి ధాటికి తాజాగా మరో పార్లమెంట్ సభ్యుడు బలయ్యారు. కర్ణాటకకు చెందిన భాజపా రాజ్యసభ సభ్యుడు అశోక్ గస్తీ (55) ప్రాణాలు కోల్పోయారు. కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో ఈ నెల 2న ఆస్పత్రిలో చేరిన ఆయన.. బెంగళూరులో చికిత్సపొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు.

గతంలో కర్ణాటక బీసీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన అశోక్ గస్తీ.. ఈ ఏడాది జూలై 22న ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల తమిళనాడులోని కన్యాకుమారి లోక్‌సభ ఎంపీ, కాంగ్రెస్ నేత వసంత్‌కుమార్ కరోనాతో ప్రాణాలు కోల్పోగా.. బుధవారం రోజు తిరుపతి ఎంపీ దుర్గాప్రసాద్ కన్నుమూసిన విషయం తరువాయి 2లో..

# ఏపీలో సమగ్ర పరిశ్రమ సర్వే

**ఐదు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుకు కేంద్ర సంస్థలు అంగీకారం**

**ఐటీ, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖల మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి**



విజయవాడ : రాష్ట్రంలో సమగ్ర పరిశ్రమ సర్వే చేశామని పరిశ్రమలు, ఐటీ, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖల మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐదు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుకు కేంద్ర సంస్థలు అంగీకరించాయని పేర్కొన్నారు. నీతి ఆయోగ్ ఛైర్మన్ 'నాడు-నేడు' కార్యక్రమాన్ని అభినందించారని తెలిపారు. 8 ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధికి కేంద్ర సహకారం ఉంటుందని ఆయన చెప్పారని గౌతమ్‌రెడ్డి వెల్లడించారు. ("డిసెంబర్ నుంచి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. బల్క్ డ్రగ్ పార్క్‌ని ఏపీకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. డిసెంబర్ 15 నాటికి భావనపాడు, రామాయపట్నం పోర్టుల పనులు ప్రారంభిస్తామని"తెలిపారు. విశాఖలో ఐటీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వరల్డ్ క్లౌడ్ సెంటర్‌ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. వర్క్ ఫ్రం హోమ్‌కి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని" మంత్రి గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు.

## మరణాల రేటు 1% దిగువకు తేవడమే లక్ష్యం

దిల్లీ: దేశంలో కరోనా మరణాల రేటును 1 శాతం కంటే దిగువకు తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ తెలిపారు. ప్రస్తుతం దేశంలో మరణాల రేటు 1.64 శాతంగా ఉందని తరువాయి 2లో..

# కేంద్రం జోక్యం చేసుకోవాలి

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి**




న్యూఢిల్లీ : చట్టం ముందు అందరూ సమానులే అన్న సూత్రాన్ని విస్మరించి న్యాయవ్యవస్థ పక్షపాతంతో వ్యవహరిస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి అన్నారు. తాను ఏ జడ్జికి ఉద్దేశాలు ఆపాదించడం లేదని అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే నిషేధం విధిస్తారని వివరించారు. న్యాయ స్థానాలు మీడియా నోరు నొక్కు తున్నాయని, పౌరుల ప్రాథమిక హక్కులను హరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మాన్ని కాపాడాల్సిన వారి వారే పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. తాజా వివాదంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు.

ఈ మేరకు ఆయనఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి పార్లమెంట్ వద్ద గురువారం మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో న్యాయ వ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని రాజ్యసభలో ఆయన వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాజాగా విధించిన ఉత్తర్వులపై న్యాయపరమైన అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని అభిప్రాయ పడ్డారు.

### ప్రధానికి పరిస్థితి వివరిస్తాం

ఆంధ్రప్రదేశ్‌లో న్యాయ వవస్థ పనితీరుపై ప్రధాని నరేంద్ర మోదీని, మిగతా కేంద్ర మంత్రులను కలిసి పరిస్థితి వివరిస్తామని వైఎస్సార్‌సీపీ లోక్ సభ పక్షనేత మిథున్ రెడ్డి అన్నారు. ప్రజల అభివృద్ధి పనులుకు కూడా కోర్టులు అడ్డుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థలో కొంత మంది వల్ల ఈ పరిస్తితి తలెత్తిందని విమర్శించారు. కుంభకోణాలపై దర్యాప్తులు జరుగుతుంటే కోర్టులు అడ్డుపడటం వింతగా ఉందని ఎంపీ మిథున్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కుంభకోణాలను వెలికితీయాలని కోర్టులే ఆదేశించాలని అన్నారు. పార్లమెంట్ లోపల తమకు మాట్లాడే అధికారం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులపై కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు.



# ఆర్థిక స్వావలంబన దిశగా ఆసరా

## శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం : మహిళల ఆర్థిక స్థితిగతులను పెంచి ఆర్థిక స్వాతంత్ర్యం రావాలనే ఉద్దేశ్యంతో వై.యస్.ఆర్.ఆసరా పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మాజీ మంత్రి, శ్రీకాకుళం శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం ఉదయం చాపురం పంచాయతీ, గోవింద్ నగర్ కాలనీ లో వై.యస్.ఆర్. ఆసరా వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వై.ఎస్.ఆర్ ఆసరా పథకం ద్వారా ఏర్పాటు చేసిన కిరాణా దుకాణాన్ని శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకువెళ్లాలనేది ప్రభుత్వ లక్ష్యమని, వారి ఆర్థికస్థితి గతులు పెంచి, ఆర్థిక స్వతంత్రం రావాలని ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు.

ఒక కుటుంబంలోని మహిళలు బాధ్యతగా వ్యవహరిస్తారని, అటువంటివారికి అవసరమైన శక్తిని అందించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. అలాంటి భావజాలానికి అనుకూలంగానే ప్రభుత్వం ఇన్నిరకాల పథకాలకు రూపకల్పన చేసిందని చెప్పారు. 45 ఏళ్ళు పైబడిన మహిళలకు వై.ఎస్.ఆర్ చేదోడు ద్వారా రూ.18,750 డబ్బు ఇచ్చినా, ఇప్పటి వరకు వ్యాపారం చేస్తున్న వారికి రూ.75,000/-లను తక్కువ వడ్డీకే అందించి డీ సెంట్రలైజ్ చేసి దానితో మల్టీ నేషనల్ కంపెనీలతో టైఅప్ అయ్యి వారి దగ్గర కొన్న సరుకులు, తక్కువ ధరకే అందించి ఎక్కువ ప్రయోజనం పొందే విధంగా చేసే ఏర్పాట్లన్నీ దీనిలో భాగమేనని ఆయన తేల్చిచెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక కార్యక్రమాలు చేపట్టారని, ఏ బలమైన సమాజానికి మహిళలే ఆయువుపట్టు అని గుర్తించి, వారికి ఆర్థిక స్వతంత్రం కలిగి ఉండేలా చేయడం, వారి సామాజిక స్థితిగతులు మెరుగుపరచడం, పేదలకు ఆదుకునే ప్రభుత్వం ఉంది అనే ధైర్యాన్ని అందించేందుకు ఇలాంటి పథకాలు అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. సంపాదన చేసుకోడానికి మహిళలు ముందుకు రావడం ద్వారా కుటుంబంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. పెద్ద ఎత్తున ఇంత ధనాన్ని ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు అందచేసే ప్రక్రియ ఇలానే ఈ ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతుందని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున మహిళలు కోసం ధనాన్ని కేటాయించిన కార్యక్రమాలు లేవని, ఈరోజు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని కితాబిచ్చారు. దీర్ఘ కాలంలో దీని తాలుకా ప్రయోజనాలు మనకి స్పష్టంగా కనిపిస్తాయని అన్నారు. సమాజాభివృద్ధికి, కుటుంబాల అభివృద్ధికి మరింత ఆర్థిక స్వాతంత్ర్యానికి, సామాజిక స్థితిగతులు పెరగడానికి ముఖ్యంగా మహిళకు ప్రయోజనంగా ఈ పథకాలు ఉంటాయని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బి.నగేష్ , ఏరియా కో ఆర్డినేటర్ కొండలరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పి కొటేశ్వరమ్మ, కోశాధికారి హేమలత, ఏ.పి.ఎం త్రినాధమ్మ, అల్లు లక్ష్మీనారాయణ ,ముకళ్ల తాతబాబు ,గుడ్ల దాము ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటీలో డస్ట్‌బిన్‌ల ఏర్పాటు



గాజువాక: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సింథియా వద్దనున్న ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటీ ఆవరణలోను, బయట గురువారం డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య ఇంజేటి నిరంజన్‌కుమార్ మాట్లాడుతూ చెత్తను సేకరించి, తగిన రీతిలో వ్యర్థ పదార్థాలను నిర్వహించడం స్వచ్ఛభారత్‌లో కీలక విషయమని, అందుకే విరివిరిగా డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం గృహనిర్వాహణ సిబ్బందికి, స్థానిక మహిళలకు డస్ట్‌బిన్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ నోడల్ అధికారి కె.అర్జునరావు, అధ్యాపకులు పవన్‌కుమార్, ప్రేమ్‌చంద్, డా.బి.వి.రామలింగేశ్వరరావు, డాక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో మోదీ పుట్టినరోజు వేడుకలు



నాతవరం : నాతవరంలో దేశప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని గురువారం మండల బిజెపి నాయకులు లక్కోజు విక్రమ్ ఆధ్వర్యంలో సేవా సప్తాహం కార్య క్రమంలో భాగంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె శ్రీనివాసరావు చేతుల మీదుగా మాస్కులు, శానిటైజర్‌లు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బడ్డు వెంకట రజిని, గవిరెడ్డి, త్రినాథ్, మండల ఉపాధ్యక్షులు పోలుపర్తి సూరిబాబు, భవాని రుషి, చింతకాయల చిట్టిబాబు, వేమల సూర్యనారాయణ, గుడివాడ కృష్ణ, తానారి శ్రీను తదితరులు పాల్గన్నారు. అదే విధంగా నాతవరం మండలం జిల్లేడిపూడి గ్రామంలో సబ్బి కుమారస్వామి ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. జామ, నిమ్మ, పూలు, వెలగ మొత్తం 120 మొక్కలను పంపిణీ చేశారు.

## ఇంటక్ ఆధ్వర్యంలో సుబ్బరామిరెడ్డి జన్మదిన వేడుకలు



గాజువాక: మాజీ రాజ్యసభ సభ్యులు, కళాభంధు, డా. సుబ్బిరామిరెడ్డి జన్మదిన వేడుకలను ఐఎన్‌టియుసి జిల్లా జనరల్ కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం ఆద్వర్యంలో నిరాడంబరంగా నిర్వహించారు. గురువారం నగరంలోని సుబ్బిరామిరెడ్డి విశ్రాంతి భవనం వద్ద భారీ కేక్‌ను కట్ చేసి సుబ్బరామిరెడ్డికి శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. సుబ్బిరామిరెడ్డి కళాపీఠం కార్యదర్శి యం.కె. భాషా పాల్గొని మాట్లాడుతూ నిశ్వార్ధపరుడు, పేదలపెన్నిది డా. సుబ్బిరామిరెడ్డి అని అన్నారు.

అటువంటి మహానీయుడు నిండునూరేళ్ళు అష్టఐశ్వర్యాలతో జీవించాలని, రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికప్రాంత ఇంటక్ కార్యదర్శి యం.మధు, హెచ్‌పిసియల్ కాంట్రాక్టు కార్మికుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు తాతబాబు, వై.నర్శింగరావు, ఇంటక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అవసరాల నిమిత్తం ఉన్న స్థలంలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేయడం సరికాదు

**–తమ అవసరాలకు కేటాయించిన స్థలంలో రైతు భరోసా కేంద్రం నిర్మిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం**

**-గ్రామ నిషాని స్థలం వద్ద హస్నాబాద్ గ్రామస్థుల అందోళన ...**



యలమంచిలి : గ్రామ అవసరాల నిమిత్తం కాలిగా ఉన్న స్థలంలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేయడం సరికాదని యలమంచిలి మండలం రేగుపాలెం హస్నాబాద్ కోలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఈమేరకు గ్రామంలో నిషాని పరిశర ప్రాంతం లో కాలిగా ఉన్న సుమారు 12 సెంట్ల స్థలంలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసేందుకు గురువారం రెవిన్యూ సిబ్బంది సదరు స్థలంలో కొలతలు వేశారు. విశయం తెలుసుకున్న రేగుపాలెం హస్నాబాద్ గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని ఫ్రభుత్వం గ్రామ అవసరాల నిమిత్తం వుంచిన స్థలంలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు తగదంటూ నినాదాలు చేశారు. 1983-84 వ సం: లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావు ప్రభుత్వం ముస్లిం పేదలకు మా యొక్క సొంత భూములు ప్రభుత్వం అతి తక్కువ ధరలో గ్రామ ముస్లింలు అందరూ కలిసి సుమారు 3 ఎకరాలు భూమి ఇచ్చామని ఆ భూమిలో సుమారుగా 88 మంది ఒక్కొక్క మనిషికి 3 సెంట్లు చొప్పున భూమిని ఇచ్చామని అన్నారు. అదికారులు స్పందించి గ్రామంలో నివాసముంటున్న ముస్లిం కుటుంబాల సౌకర్యార్థం సదరు స్థలంలో షాదీ ఖానా నిర్మించాలని విజ్ఞ్యప్తి చేస్తున్నారు . ఈవిషయమై ఉప ముక్యమంత్రి అంజద్ బాషా దృష్టికి తీసుకు వెళ్తామని గ్రామస్తులు అంటున్నారు . ఇప్పటికైన అదికారులు స్పందించి తమ అవసరాలకు కేటాయించిన స్థలంలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు ప్రక్రియ నిలుపుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

మొదటి పేజీ తరువాయి

## కరోనాతో మరో ఎంపీ కన్నుమూత

తెలిసిందే.

ఎంపీ మృతిపై రాజ్యసభ ఛైర్మన్ సంతాపం

భాజపా ఎంపీ అశోక్ గస్తీ మృతిపట్ల ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యానాయుడు విచారం వ్యక్తంచేశారు. నిరాడంబరత, నిబద్ధత కలిగిన నేత అని గుర్తు చేసుకున్నారు. అశోక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డీకే శివకుమార్ కూడా ట్వీట్ చేశారు. భాజపా ఎంపీ మృతిపట్ల ఆయన సంతాపం తెలిపారు. అశోక్ కుటుంబ సభ్యులు, సన్నిహితులకు సానుభూతి తెలిపారు.

## సీఎం జగన్‌ను కలిసిన టీటీడీ ఛైర్మన్

ఈవో ఏవీ ధర్మారెడ్డి హాజరై సీఎం జగన్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు తీర్థ ప్రసాదాలు అందజేసి, శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హాజరై సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించాల్సిందిగా కోరారు.

## *మరణాల రేటు 1% దిగువకు తేవడమే లక్ష్యం*

చెప్పారు. ప్రపంచంలోకెల్లా అతి తక్కువ మరణాల రేటు ఇదేనని తెలిపారు. రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడారు.

ప్రస్తుతం దేశంలో రికవరీ రేటు 78-79 శాతంగా ఉందని కేంద్రమంత్రి చెప్పారు. ప్రపంచంలోనే అతి ఎక్కువ రికవరీ రేటు కలిగిన దేశం మనదేనని చెప్పారు. దేశంలో పాజిటివ్ కేసులు 50 లక్షలు దాటినప్పటికీ యాక్టివ్ కేసుల సంఖ్య 20 శాతం కంటే తక్కువేనని వెల్లడించారు. యూరప్ దేశాలతో పోలిస్తే కరోనా మహమ్మారి వల్ల చనిపోయిన వారి సంఖ్య దేశంలో తక్కువేనని తెలిపారు. అతి ఎక్కువ టెస్టులు చేసిన అమెరికా కంటే ఎక్కువ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించినట్లు హర్షవర్ధన్ పేర్కొన్నారు.

వచ్చే ఏడాది ప్రారంభానికి దేశంలో కరోనా వైరస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని అంచనా వేస్తున్నట్లు హర్షవర్ధన్ ఆశాభావం వ్యక్తం చేశారు. కరోనా కారణంగా దేశంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితులను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఆయన నేతృత్వంలోని నిపుణుల బృందం గొప్ప ప్రణాళికతో పనిచేస్తోందన్నారు. జనవరి 30న దేశంలో మొదటి కేసు నమోదుకాకముందే దానికి సంబంధించిన సూచనలు చేశామన్నారు. మొదటి కేసు నమోదైనప్పుడే కాంటాక్ట్ ట్రేసింగ్ ద్వారా 162 మందిని గుర్తించామని చెప్పారు. కేసుల సంఖ్యను తగ్గించడానికి లాక్‌డౌన్ దోహదం చేసిందని హర్షవర్ధన్ తెలిపారు.

## ఏ దేశంపైనా ఎన్నడూ మనం దాడి చేయలేదు

చర్చించాలనుకుంటే.. వారితో వీలైతే ఏకాంతంగా కూడా మాట్లాడాలన్నారు. దేశ ఐక్యత, సమగ్రత అంశంలో అందరూ ఆసక్తిగా ఉంటారన్నారు. వాస్తవంగా ఎల్ఏసీ వద్ద ఉన్న పరిస్థితి ఏంటో తెలియాలని విపక్షాలకు ఉంటుందని, వారికి పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని వెంకయ్య సూచించారు. విపక్ష సభ్యులను విశ్వాసంలోకి తీసుకుని వారికి ప్రభుత్వ విధానం తెలియచేయాలన్నారు.

## పదివేల లేఅవుట్లు గుర్తించాం..

హామీ మండలి (ఎస్ఇజిసి) సభ్యులు హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధిలో ఉపాధి హామీ నిధులు కీలకమని, ఇతర రాష్ట్రాల్లో ఉపాధి హామీ ఏ రకంగా జరుగుతుందో మండలి సభ్యులు పరిశీలించేలా చర్యలు తీసుకుంటా మని ఆయన పేర్కొన్నారు. "ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు నియోజకవర్గానికి రూ.10 కోట్లు కేటాయించబోతున్నాం. నూరు శాతం ఉపాధి హామీ నిధులతోనే పనులు చేపట్టేందుకు వీలుగా చర్యలు తీసుకుం టున్నాం. వైఎస్సార్ క్లినిక్, ఆర్‌బీకే, నాడు-నేడు, సచివాలయ భవనాల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని" అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి హామీ కింద ఈ నాలుగు రకాల పనులను అక్టోబర్ నెల నాటికి పూర్తి చేస్తే నియోజకవర్గానికి ఇంకా అదనంగా మరో రూ.5 కోట్లు ఇస్తామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు.

## విశ్వకర్మ జయంతి మహోత్సవ వేడుకలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం : శ్రీ విశ్వేశ్వర వీర బ్రహ్మేంద్ర కార్పెంటర్స్ సంఘం , శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ సంఘం వారు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వకర్మ జయంతి మహోత్సవ వేడుకలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ రామకృష్ణాపురం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వామివారి పూజ అనంతరం తీర్ధ ప్రసాధములు అందజేశారు. కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, వైసీపీ శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.



*విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు కీ॥ శే బల్లి దుర్గాప్రసాద్ రావు చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, మాజీ కార్పొరేటర్ బానాల శ్రీను, రామకృష్ణ, స్వరూప్, సుశీల, గౌతమ్, నాయుడు, సాగర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.*

# సిఇఎస్‌సిసి సంచాలకులుగా ఆచార్య బాలప్రసాద్

## అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి


వీసీ ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న ఆచార్య బాల ప్రసాద్

ఆంధ్రా విశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వ విద్యాలయంలో నెలకొల్పిన సెంటర్ ఫర్ ఇన్విరాన్‌మెంట్, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ అండ్ క్లైమేట్ చేంజ్ (సిఇఎస్‌సిసి) కేంద్రం సంచా లకునిగా ఏయూ సివిల్ ఇంజనీరింగ్ ఆచార్యులు ఎస్.బాల ప్రసాద్ నియమితు లయ్యారు. ఈ మేరకు గురు వారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులను స్వీకరిం చారు.

ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వర్సిటీ పరంగా పర్యావరణ పరిరక్షణ సంబం ధిత అంశా లపై విస్తృత పరిశో ధనలు జరిపే దిశగా ఈ కేంద్రం పనిచేయాలని సూచిం చారు. వర్తమాన సమాజం ఎదుర్కొం టున్న అనేక సవాళ్లు, ప్రపంచ వ్యాప్తగా జరుగుతున్న పర్యావరణ మార్పులు, సమస్య లపై పరిశోధ నలు జరిపి తగిన పరిష్కారాలు చూపే దిశగా కేంద్రం పనిచేయాలన్నారు.

# విశాఖ ప్రజల సేవలలో టిఎస్సార్

## పుట్టినరోజు వేడుకల్లో వక్తలు



విశాఖపట్నం : విశాఖలోని వివిధ వర్గాల ప్రజల సంక్షేమం కోసం డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి సుదర్ఘీకాలంగా సేవలందిస్తున్నారని గురువారం ఆయన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వక్తలు అన్నారు. టిఎస్సార్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టి.సుబ్బరామిరెడ్డి కార్యదర్శి ఎస్.కె.భాషా మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రిగా, పార్లమెంట్ సభ్యులుగా విశాఖ అభివృద్ధికి ఆయన పాటుపడ్డారన్నారు. అలాగే తన సొంత నిధులతో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అనేక సంవత్సరాలుగా వాడవాడన నిరంతరం వైద్యసేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే కెజిహెచ్ ఆవరణలో రోగుల సహాయ కుల కోసం సుమారు రూ.4 కోట్లతో డార్మిటరీ నిర్మించారన్నారు. టిఎస్సార్ కృషితో అగనం పూడిలో హెూమీబాబా క్యాన్సర్ ఆసుపత్రి సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రతి ఏటా విశాఖలో రెండు రోజులపాటు అట్ట హాసంగా జరిగే టిఎస్సార్ జన్మదిన వేడుకలు ఈ ఏడాది కోవిడ్ కారణంగా స్థానిక టిఎస్సార్ బంగ్లాలో నిరాడంబరంగరా జరిగాయి. అభి మానులు, కార్యాలయ సిబ్బంది మధ్య కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో దల్లి రామ కృష్ణారెడ్డి, బొర్రా శ్రీనివాసులరెడ్డి, డి.వి.ఎస్ ప్రసాద్‌రెడ్డి, కె.చినబాబు, కె.గురవయ్య, టిఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 98వవార్డులో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

## మోడీ పేరిట పూజలు సేవా కార్యక్రమాలు చేపట్టిన బీజేపీ నాయకులు



సింహాచలం : భరతమాత ముద్దుబిడ్డ మన దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి 70వ జన్మదినం సందర్భంగా వారం రోజుల పాటు బీజేపీ సప్తాహం కార్యక్రమాన్ని పురస్కరించుకుని భీమిలి నియోజకవర్గం 98 వ వార్డు సింహాచలం లో గురువారం ఉదయం కొండ మెట్ల మార్గంలో ఉన్నటువంటి సాక్షి హనుమాన్ ఆలయంలో మరియు సింహపురి కాలనీ లో గల రామాలయమునందు మన దేశ ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోదీ గారి గోత్రనామాలతో దేశం హితం కోరుతూ స్వామికి అర్చన అభిషేకాలు చేయించి భక్తులకు ప్రసాద వితరణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా యువమోర్చా జోనల్ ఇంచార్జ్ పేరి శ్రావణ్ కుమార్ 98 వార్డు భారతీయ జనతా పార్టీ నాయకులు కొడుకుల శ్రీరామచంద్రమూర్తి భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవి పద్మజా పాత్ర 98 వార్డు భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు కిరణ్ వెంకుమహంతి యువమోర్చా అధ్యక్షులు చొప్పా వెంకట్రావు,యువమోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్ర సాయి 98వ వార్డు భారతీయ జనతా పార్టీ నాయకులు గన్నవరపు సూర్యనారాయణ తొమ్మిదో వార్డు భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ దేశాలల్లో భారతదేశానికి ఖ్యాతి తెచ్చిన ప్రధాని మోడీ

## బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం : దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచ దేశాలల్లో భారతదేశానికి ఖ్యాతి తెచ్చిన ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ అని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు అన్నారు. గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాల్గొన్న ఆయన బిజెపి నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పండు లు పంపిణి చేశారు. అలాగే కొండకర్ల ఇచ్ఛా ఫౌండషన్ మానిసిక దివ్యాంగు లకు పండులు పంపిణి చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాజాన రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి గొంతిన సాయిరాం, కోరుకొండ ప్రసాద్ (జనసేన), మేరుగు కాసుబాబు, అగ్గాల హను మంతురావు, పప్పల రామరావు, నాగేంద్ర, దొడ్డి సత్యనారాయణ, యల్లపు రాజేశ్వరరావు, కూండ్రపు సత్తిబాబు, పిట్ల సత్యారావు తది తరులు పాల్గొన్నారు.

# మంత్రి ముత్తంశెట్టి కరోనా నుండి త్వరగా కోలుకోవాలని వైసీపీ నాయకులు పూజలు



భీమునిపట్నం : అభివృద్ధి బాటసారి, ప్రజా సేవకులు, నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పడితప్పించే మనిషి మన మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాసరావు కరోనా మహమ్మారి నుంచి త్వరగా కోలుకోవాలని...

గురువారం భీమిలీ జోన్ జీవీఎంసీ 1వ వార్డ్ తగరపువలస జంక్షన్ వద్ద ఉన్న షిరిడిసాయి బాబా ఆలయంలోకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిని అక్కరమాని పద్మావతి రామునాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గాపిల్ల ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు ఉప్పాడ నాగేశ్వరరావు, కొప్పల రమేష్, యూత్ అధ్యక్షుడు బింగి. హరి కిరణ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిరి విజయకుమార్, సీనియర్ నాయకులు అక్కరమాని చిన్నబాబు, వెంపాడ వెంకటరమణ రెడ్డి,గంద్రేడ్డి ఈశ్వరావు, జీరు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గొలుగొండ మండలంలో మరో 12 కరోనా పాజిటివ్ కేసులు

గొలుగొండ : మండలంలో గురువారం 51 మందికి కరోనా వైద్య పరీక్షలు నిర్వహించగా 12 మందికి కరోనా పాజిటివ్ వచ్చినట్టు గొలుగొండ వైద్యాధికారి ధనలక్ష్మి తెలిపారు. మండలంలో పాకలపాడులో 5, పాత మల్లంపేట పంచాయతీ గదబపాలెంలో 1, అమ్మపేటలో 2, లింగంపేటలో నాగన్న దొర పాలెం 3, మరో ముగ్గురు గర్భిణీలకు కరోనా పాజిటివ్ వచ్చినట్లుగా ఆమె తెలిపారు.

# పరిసరాలు శుభ్రత బాధ్యత గా భావించాలి



కంచరపాలెం : పరిశరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాద్యతగా బావించాలని జీవీఎంసీ జోన్ -4 సహయక వైద్యధికారి ఎ .రాజేష్ పెర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 31 వ వార్డు పరిధి జగన్నాధ పురం తదితర ప్రాంతల్లో గురువారం స్థానికులకు సిజన్ వ్యాథులపై తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ అవగహన కల్పించారు. ఈసందర్బంగా కొన్ని సూచనలు చేసారు .ముక్యంగా పరిశరాలు ఎప్పటికప్పుడు శుభ్ర పరచుకోవాలని , ఇంటి ఆవరణలో వెలుపల నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .అదే విదంగా వ్యక్తి గత శు భ్రత పాటించడం ద్వార వ్యాదులు సోకకుండ ఉండొచ్చని సూచించారు .కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇనస్పెక్టర్ సచివాలయం సిబ్బంది పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గున్నారు.

# వెంకన్నపాలెం లో రెండు కార్లు ఢీ, తప్పిన ప్రమాదం



చోడవరం : చోడవరం - అనకాపల్లి ప్రధాన రహదారి వెంకన్న పాలెం మసీదు సమీపంలో గురువారం తెల్లవారుజామున ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు కార్లు ముందు భాగాలు దెబ్బతినగా అదృష్టవశాత్తు కారులో ఉన్న బెలూన్లు ఓపెన్ కావడంతో లోపల ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాలేదు. కాగా అంబే రు పురం గ్రామ శివారు వెంకన్న పాలెం 10వ వార్డులో ఇటీవల కాలంలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు విస్తరణ పనులు చేపట పోవడంతో పాటు, రోడ్డు పక్కనే ఉన్న మర్రిచెట్టు కోమ్మలు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కరం గా మారడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇదే ప్రాంతంలో చాలామంది ప్రమాదాలకు గురై గాయాలపాలు అవుతున్నారని, అధికారులు నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజాసమస్యలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలి

- ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణ చర్యలు ఆపాలి
- ఇన్‌కంట్యాక్స్ పరిధిలో లేని ప్రజలకు 7500 రూపాయల ఆర్థిక సహాయం అందించాలి - సిపిఎం డిమాండ్



విశాఖపట్నం : పార్లమెంట్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చ జరపాలని, ప్రభుత్వరంగ పరిశ్రమలు ప్రైవేటీకణ చర్యలు నిలుపుదల చేయాలని, ఇన్‌కం ట్యాక్స్ పరిధిలో లేని కార్మికు లకు 7500 ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ నేడు మద్దిలపాలెం కళాభారతి వద్ద సచివాలయం వద్ద సిపిఎం మద్దిలపాలెం కమిటీ నిరనస తెలిపింది. ఈ సందర్భంగా నగర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సమయాన్ని తగ్గించివేయడం వల్ల ప్రజా సమస్యలు లేవనెత్తడానికి అవకాశం లేకుండా పోతుందన్నారు. దేశ ఆర్థికవ్యవస్థకు పట్టుకొమ్మలుగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తోందన్నారు. లక్ష కుటుంబాలకు ఉపాధి కల్పించే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పోస్కోకు కట్టబెట్టడాన్ని వైసిపి ఎంపిలు పార్లమెంట్‌లో నిలదీయాలన్నారు. కరోనా నేపథ్యంలో ప్రజ లను, కార్మికుల ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రజ లకు నష్టం చేసే విధానాలను అవలం భిస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికే రైతులకు, ప్రజలపై భారాలు వేసే విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ఈ సంస్కరణల వల్ల రాష్ట్రాల హక్కులు కూడా కోల్పోతాయన్నారు. మోడీ ప్రభుత్వం జిఎస్‌టి ఆధాయంలో రాష్ట్రాలకు వాటాలు ఇవ్వకుండా రాష్ట్రాలను బలహీనపరుస్తుందన్నారు. కోవిడ్ నేపథ్యంలో పియమ్స్ కేర్‌కు వచ్చిన నిధులు ఏకపక్షంగా కార్పొరేట్ సంస్థలు కట్టబెడుతుంది తప్ప కోవిడ్ ఖర్చులుకోసం రాష్ట్రాలకు ఇవ్వడం లేదని విమర్శించారు.

సిపిఎం నగర కమిటీ సభ్యులు పి.మణి మాట్లాడుతూ ఇన్‌కం ట్యాక్స్ పరిధిలో లేని ఆటో, తోపుడుబండ్లు, మున్సిపల్, మోటార్ ట్రాన్స్‌పోర్టు కార్మికులతో పాటు ఇతర అసంఘ టితరంగ కార్మికులకు నెలకు 7500 రూ.ఎలు ఆర్థిక సహాయం చేయాలని గత 5నెలల నుండి డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయన్నారు. ఉపాధి కోల్పో యిన కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, ప్రైవేట్ ఉపాధ్యాయులను తక్షణమే ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి వి.కృష్ణా రావు, నాయకులు అప్పారావు, కుమారి, సింహా చలం, గంటా శ్రీరాం, రవి, ప్రభుదాస్ తది తరులు పాల్గొన్నారు.

# చిట్టివలస జ్యూట్‌మిల్ వద్ద నాలుగు కార్మిక సంఘాలతో సమావేశం



భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ వద్ద జ్యూట్ మిల్ నాలుగు కార్మిక సంఘాల తో ఐఎన్‌టియుసి అధ్యక్షులు కాకర్లపూడి వరహాలరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల పూడి వరహాల రాజు మాట్లాడుతూ ఈఏడాది డిశంబర్ 31లోపు బకాయిలు చెల్లించడానికి యాజమాన్యం ఒప్పుకుందనీ లేని యెడల ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందనీ చెప్పారు. సుదీర్ఘ చర్చలలో చిట్టివలస జ్యూట్ మిల్ ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు గత అగ్రిమెంట్ కార్మికులకు న్యాయం జరిగేటట్లు చూస్తున్నారనీ అన్నారు. జ్యూట్ మిల్ క్వార్టర్స్ గురించి యాజమాన్యం తో చర్చించి చెపుతాని అన్నారు. 2009 నుండి జ్యూట్ మిల్ మూసి సుమారు 6వేల మంది కార్మికులు చాలా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్షులు జీరు కైలాషరెడ్డి మాట్లాడుతూ 2020 వరకు లాకౌట్ కాలంలో మరణించిన కార్మికులకు నష్ట పరిహారంగా సెప్టెంబర్ లో నాలుగు కార్మిక సంఘాలు ఐదు వేలు డిమాండ్ చేయగా యాజమాన్యం అంగీకరించిందనీ చెప్పారు. అలాగే 692 మంది మారు పేరు కార్మికులకు పేర్లు మార్పు చేసే భాద్యత యాజమాన్యం తీసుకుంటూ హై కోర్టు కు అయ్యే ఖర్చులు పూర్తిగా యాజమాన్యం తీసుకోవటానికి అంగీకరించిందనీ అన్నారు.

అక్టోబరు 1 నుండి డిసెంబర్ 31 వ తేదీ లోపు బకాయిలు చెల్లించటానికి యాజమాన్యం అగ్రిమెంట్ ఒప్పుకోవడం జరిగిందనీ, లేని ఎడల యాజమాన్యం ఆస్తులు జప్తు చేయడానికి అంగీకరించారనీ అన్నారు. ఎఐటియుసి సెక్రటరీ కొండపు ఈశ్వర్రావు మాట్లాడుతూ యాజమాన్యం మీద భరోసా లేదనీ, మంత్రి చొరవ తీసుకుని చేసినట్లయితే అంగీకారమేననీ చెప్పారు. ఇందులో కార్మిక సంఘాల నాయకులు జీరు వెంకట రెడ్డి, చిల్ల భాస్కర్ రెడ్డి, కార్మికులు వంద మంది పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## కరోనా సంక్షోభ సమయాన్ని సానుకూలంగా మార్చుకోవాలి

కరోనా సంక్షోభ సమయాన్ని సానుకూలంగా మార్చుకోవాలని చెప్పిన ప్రధాని మోదీ. ఈ కష్టకాలాన్ని ప్రజావ్యతిరేక చట్టాల రూపకల్పనకు అవకాశంగా చేసుకున్నట్లు కనబడుతున్నది. వ్యవసాయరంగ సంస్కరణల పేరిట రైతాంగ వ్యతిరేక బిల్లులు మూడు తెచ్చిన మోదీ ప్రభుత్వం, 'విద్యుత్ సవరణ బిల్లు- 2003' పేరిట మరో వినాశకర చట్టాన్ని తేవటానికి సమాయత్తమవుతున్నది. ఈ బిల్లే చట్టరూపం ధరిస్తే విద్యుత్తు ఉత్పాదన, సరఫరా, రాయితీలవం టివన్నీ కేంద్రం చేతుల్లోకి వెళతాయి. మరో అర్థంలో చెప్పాలంటే విద్యుత్తు వ్యవస్థ అంతా ప్రైవేటుపరం అవుతుంది. విధాన నిర్ణయాధికారమేదీ రాష్ట్రాల చేతుల్లో ఉండదు. వినియోగదారుడైన ప్రతి రైతూ కరెంట్ మోటర్‌కు మీటర్‌ను బిగించుకొని రీడింగ్ ప్రకారం బిల్లులు చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న క్రాస్ సబ్సిడీలు, ఉచిత కరెంట్ లాంటివన్నీ చట్టవ్యతిరేకమైపోతాయి. ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసింది. సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడిచే బిల్లును వ్యతిరేకించాల్సిందిగా బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలకు పిలుపునిచ్చింది.

మోదీ ప్రభుత్వం మొదటినుంచీ రైతులపై కత్తిగట్టినట్లే వ్యవహరిస్తున్నది. వ్యవసాయాధారిత సమాజంలో రైతుల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసి, సబ్సిడీ పథకాలు తేవడానికి బదులు కోతలు వాతలు పెడుతున్నది. దీనిలో భాగంగానే మూడు రైతు వ్యతిరేక బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. పంటలకు గిట్టుబాటు ధరలుబీ ప్రైవేటు పెట్టుబడులు సమకూర్చుకోవటం, తగిన సాంకేతికతను ప్రోదిచేసుకోవటంబీ పంట విక్రయానికి స్వేచ్ఛామార్కెట్ విధానం ఎంతో మేలు చేస్తుందని మోదీ ప్రభుత్వం ఈ బిల్లుల సందర్భంగా చెప్పుకొచ్చింది. కేంద్రం మాటలన్నీ అబద్ధాలకు అందమైన వేషమేసినట్లుగా ఉన్నాయి తప్ప మరొకటి కాదు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ, రైతులకు దన్నుగా ఉన్న రైతు వ్యవసాయ మార్కెట్ విధానానికి తూట్లు పొడిచి స్వేచ్ఛామార్కెట్ పేర రైతు ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెడుతున్నది.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచీ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటమే పనిగా పెట్టుకున్నది. దశాబ్దాలుగా ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని లాభాల బాటలో నడుస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ఎల్‌ఐసీ, రైల్వేలు, వైమానిక రంగాల్లోకి ప్రైవేట్‌ను ఆహ్వానిస్తున్నది. చివరికి ఆత్మనిర్భర్ పేరుతో రక్షణ రంగ ఉత్పత్తులను సైతం ప్రైవేటుకు అప్పజెప్పుతున్నది. మొత్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కాకులను కొట్టి గద్దలకు వేసినట్లుగా ప్రజల ప్రయోజనాలను బలిపెడుతున్నవే. ఈ నేపథ్యంలో రైతాంగ సంక్షేమం కోసం కేంద్రంపై రాష్ట్రాలు ఉమ్మడి పోరుకు సమాయత్తం కావలసిన తరుణం ఆసన్నమైనది. ఇందుకు తెలంగాణతో విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలన్నీ చేయి చేయి కలుపాలి. సమాఖ్యస్ఫూర్తికి సమాధి కడుతున్న మోదీ సర్కార్‌ను నిలదీయాలి.



27వ వార్డు లో గురువారం పౌష్ఠిక ఆహార మాసోత్సవం కార్యక్రమం దొండపర్తి నెహ్రూ బజార్ వొద్దు గల అంగన్వాడీ సెంటర్ లో జరిగింది. 1000 రోజులు గర్భిణీలు తీసుకోవలసిన జాగర్తలు మరియు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్ఠిక ఆహారం మొదలగు అంశాలు మీద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్వైజర్ జానకి అంగన్వాడీ టీచర్స్ గజ లక్ష్మి, పార్వతి, సరిత పాల్గొనగా, ముఖ్య అతిధి గా వార్డు కార్పొరేటర్ అభ్యర్థి మరియు అధ్యక్షులు నీలాపు సర్వేశ్వర రెడ్డి పాల్గొన్నారు

# బాబు పాలనలో డ్వాక్రా మహిళలకు తీవ్ర అన్యాయం

### జగనన్న నవరత్నాలు దేశానికే ఆదర్శం

### మహిళల భద్రత, అభ్యున్నతే జగనన్న లక్ష్యం

### వైయస్ఆర్ ఆసరా వారోత్సవాలు



సీతమ్మధార: వై.యస్.ఆర్ ఆసరా వారోత్సవాలులో భాగంగా గ్రేటర్ విశాఖ 14వార్డు వైకాపా అభ్యర్థి కటారి అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ ఆసరా పథకం లబ్ధిదారులు డ్వాక్రా సంఘాల సభ్యులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బల్ల శ్రీను అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొన్నారు. ముందుగా సమావేశ ప్రాంగణంలో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసి వివిద రకాల స్టాల్స్ ను సందర్శించి దివంగత మహానేత డా.వై.యస్ రాజశేర రెడ్డి



చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ గత చంద్రబాబు ప్రభుత్వం డ్వాక్రా మహిళలును రాజకీయాలకు వాడుకున్నారు తప్పా వారికి మేలు చేసే ఏఒక్క కార్యక్రమం చేయలేదని అన్నారు.మన రాష్ట్రంలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. మహిళలు భద్రత కోసం,అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటు పడుతున్న మన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి కి మహిళలందరూ వెన్ను దన్నులా ఎల్లవేళలా నిలవాలని కోరారు.

**- పార్టీలకు, కులమతాలకతీతంగా నవరత్నాలు**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం నూతన ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటైన టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. 2014 నుండి 19 సంవత్సరం వరకు పచ్చ చొక్కాల వారికే సంక్షేమ పథకాలు అందాయని దుయ్య బట్టారు. జగనన్న ప్రభుత్వం లో పార్టీలకతీతంగా, కులమతాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నవరత్నాల లో భాగంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయి ఈ ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే చెందుతోందని చొక్కాకుల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భనాల శ్రీను,సేనాపతి అప్పారావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీ నంబాల రాజేష్ (పెద్ద), వార్డు అభ్యర్థులు సారిపిల్లి గోవింద్,,జోన్-2 ఏ.పి.డి మస్తాన్ బీబీ, సి.డి.ఓ పద్మావతి,టి.జగన్నాథ రెడ్డి, చొక్కాకుల రామకృష్ణ, తర్రా సతీష్, స్వరూప్,ఆదిరెడ్డి అప్పారావు, సుశిలా, నవీన్, సత్యనారాయణ, నాయుడు,హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు అసాధారణంగా వ్యవహరిస్తోంది



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో న్యాయ వ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. గురువారం ఆయన రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడారు. న్యాయ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత, పక్షపాతంతో ఉందని, ఈ ధోరణి వెంటనే మానుకోవాలని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థ కారణంగా ఆంధ్రప్రదేశ్ ఇబ్బందులు ఎదుర్కొంటోందని సభలో వివరించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులపై న్యాయపరమైన అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని, హైకోర్టు అసాధారణంగా వ్యవహరిస్తోందని, మీడియా, సోషల్ మీడియాపై నిషేధం విధించిందని సభలో ప్రస్తావించారు. మాజీ అడ్వకేట్ జనరల్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రిపోర్టు చేయవద్దని నిషేధం విధించిందని ఎంపీ విజయసాయిరెడ్డి వివరించారు. ఈ చర్యలను సమర్థించుకునే ఏ ఆధారమూ లేదని, ఈ రకమైన సెన్సార్‌షిప్ అసాధారణమైందని తెలిపారు. బ్రిటిష్ తరహాలో వ్యవహరిస్తూ.. దీనికి సంబంధించిన మరో కేసు పైన కూడా స్టే విధించారని, గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఇలా వ్యవహరిస్తున్నారని అన్నారు. మీడియా కవరేజ్, పబ్లిక్ స్క్రూటినీ లేకుండా తప్పించుకోవాలని చూస్తున్నారని తెలిపారు. జ్యుడీషియల్ నుంచి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ కరోనా నియంత్రణలో ముందంజలో ఉందని తెలిపారు. ప్రత్యేక రైళ్లు నడపండి..

అదే విధంగా హైదరాబాద్ నుంచి విశాఖపట్నం, తిరుపతికి ప్రత్యేక రైళ్లు నడపాలని ఎంపీ విజయసాయిరెడ్డి రైల్వే మంత్రి పియూష్ గోయల్‌కు విజ్ఞప్తి చేశారు. రాజ్యసభలో స్పెషల్ మెన్షనింగ్ ద్వారా ఎంపీ కోరారు. ఏపీ, తెలంగాణ మధ్య బస్సు సర్వీసులు ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. వలస కార్మికులు, ప్రయాణికులకు ఉన్న రైళ్లు సరిపోవడం లేదన్నారు.

కొత్తగా 80 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినా, అందులో హైదరాబాద్-విశాఖపట్నం, హైదరాబాద్-తిరుపతి మధ్య ఒక్క రైలు కూడా లేదని రైల్వే మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఏపీ, తెలంగాణ మధ్య అత్యధికంగా రాక పోకలు కొనసాగే మార్గాలివేనని తెలిపారు. ప్రత్యేక రైళ్లను వెంటనే ప్రవేశపెట్టి సహకరించాలని ఎంపీ విజయసాయిరెడ్డి కోరారు.

## బల్లి దుర్గాప్రసాద్‌కు వైఎస్సార్ సీపీ ఎంపీల నివాళి

**ఏపీ భవన్‌లోని బల్లి దుర్గాప్రసాద్ సంతాప సభ**



న్యూఢిల్లీ: తిరుపతి లోక్‌సభ సభ్యుడు బల్లి దుర్గాప్రసాదరావుకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు నివాళులు అర్పించారు.

ఏపీ భవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో గురువారం ఉదయం బల్లి దుర్గాప్రసాద్ సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ఎంపీలు విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సత్యవతి, గోరంట్ల మాధవ్, పోచ బ్రహ్మానందరెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, అయోధ్య రామిరెడ్డి, బెల్లాన చంద్రశేఖర్ , తలారి రంగయ్య, ఏపీ భవన్ ఉన్నతాధికారులు అభయ త్రిపాటి, భావన సక్సేనా, రమణారెడ్డి తదితరులు అంజలి ఘటించారు.వ్యక్తిగతంగా నాకు తీరని లోటు..

ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. 'బల్లి దుర్గాప్రసాద్‌తో నాకు వ్యక్తిగత అనుబంధం ఉంది. ఆయన 28 ఏళ్లకే రాజకీయ జీవితంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రతిసారి నా ఆశీస్సులు తీసుకునేవారు. ఆయన కుటుంబానికే కాదు, నాకు కూడా ఈ మరణం వ్యక్తిగతంగా లోటు. పార్లమెంట్ లో అందరితో కలివిడిగా, కలుపుగోలుగా ఉండేవారు. ఎవరు ఏ సహాయం అడిగినా వెంటనే సిద్ధంగా ఉండేవారు.' అని తెలిపారు.


# 42వ వార్డులో వై.యస్.ఆర్ ఆసరా వారోత్సవాలు



రైల్వే న్యూ కాలనీ : వై.యస్.ఆర్ ఆసరా వారోత్సవాలులో భాగంగా 42వార్డు అభ్యర్థి అళ్ళ లీలావతి, శ్రీను ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ ఆసరా పథకం లబ్ధిదారులు డ్వాక్రా సంఘాల సభ్యులు 42వార్డు రైల్వే న్యూ కోలని,వినాయకుని ఆలయం నుండి దొండ ఎరుకుమాంబ ఆలయం వరకు భారీ ర్యాలీ జరిగింది.ఈ ర్యాలీలో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి మహిళల అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు . భారత దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో మహిళలు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఒక్క వై.యస్ జగన్మోహన్ రెడ్డి ది మాత్రమేనని అన్నారు. పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వై.యస్ జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ,బానాల శ్రీను,షేఖ్ జుబేర్,బులుసు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ములగాడ: భారత ప్రధాని నరేంద్ర మోడీ 70వ జన్మదిన వేడుకల సందర్భంగా 59వార్డ్ పరిధిలోనిజింక్ అభయాంజనేయ స్వామి ఆలయంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పొలిమేర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత మాత ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు. దేశ ప్రజలకు పారదర్శక పాలన అందిస్తూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆయన నిండు నూరేళ్ళ అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆ భగవంతుని కోరినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం బీజేపి తోనే సాధ్యం అని అన్నారు. అనంతరం భక్తులకు పులిహార ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు,వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి పొలిమేర హరిత తదితరులు హాజరయ్యారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డికి మహిళలు వెన్నుదన్నుగా నిలవాలి

***- 35 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి కనక రెడ్డి***



పూర్ణ మార్కెట్: వైయస్సార్ ఆసరా వారోత్సవాల్లో చివరి రోజైన గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ, వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి అలుపన కనకరెడ్డి ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల సభ్యులతో ప్రసాద్ గార్డెన్, పండా వీధి, వెలమపేట మీదుగా దుర్గ లమ్మ గుడి జంక్షన్ వరకుభారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో కనకరెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రత, సంక్షేమం,అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలు ఎల్లవేళలా వెన్నుదన్నులానిలవాలని కోరారు. మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారత సాధించేలా వైయస్ ఆసరా పథకం ప్రవేశపెట్టరన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జీవీఎంసీ జోన్3, ఏపీ డి, నాగమణి, ఇతరవార్డులు, సి ఓ లు, వార్డ్ సి ఓ, వార్డు ఆర్ పి లు, వార్డు డోన్ ఫౌండేషన్లు. వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని కార్యక్రమమును భారీ ఎత్తున జయప్రదం చేసినారు.

## కరకవలస గ్రామంలో వింత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలింపు

అనంతగిరి : రొంపల్లి పంచాయతీ లో కరక వలస, గ్రామంలో వింత వ్యాధులతో ప్రజలు చనిపోయిన విషయం పాఠకులకు విదితమే ఈరోజు వింత వ్యాధులతో బాధపడు తున్న రోగులకు మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ కెజిహెచ్‌కు తరలించడం జరిగింది.



## 38వవార్డులో వైస్సార్ ఆసరా ముగింపు కార్యక్రమం



విశాఖపట్నం : 38 వార్డు లో గురువారం జీవీఎంసీ జోన్. 3, 38వ వార్డు బుక్కవీధి సచివాలయం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ డ్వాక్రా మహిళసంఘాల మహిళలకు ఋణ మాఫీ చేయుటలో భాగముగా వైస్సార్ ఆసరా సంకల్పించినారు.

ఇందులకు గాను వి. యమ్.ఆర్.డి.ఎ చైర్మన్ గౌరవనీయులేనా ద్రోణంరాజు శ్రీనివాస్ రాజు అదేశాల మేరకు మా 38 వ డివిజన్ కు చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు అందరూ కలిసి జీవీఎంసీ సచివాలయం లో ముగింపు కార్యక్రమం నిర్వ హించడం జరిగింది, పై కార్యక్రమంలో జి.వి.యం.సి యుసిడి ఏపిడి నాగమణి మేడం, యు. సి. డి సిడీవో రాము, మాజీ కార్పొ రేటర్ బొదిలపటి ఉమా మహేశ్వర రావు, జోన్. 3 టి.ఎల్.ఎఫ్ ప్రెసిడెంట్ బెహరా వెంకట రత్నం, 38వవార్డు ప్రెసిడెంట్ ఎస్.సన్యాసి రావు, సచివాలయం అడ్మిన్ లు జయ ప్రకాష్, గణేష్, నవీన్, ఆచార్యలు, సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ ప్రసాద్ , వైస్సార్ నాయకులు ఆదిలు, వల్లి శ్రీనివాసారావు, ఆర్.పి లు, ఎస్.ఎల్.ఎఫ్ ప్రెసిడెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యావిధానం పెను ప్రమాదం

దేవరాపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న విమర్శించారు. పాఠ శాలల విద్యా వ్యవస్థలో శాశ్వత విద్యా పద్ధతిలో కాకుండా వాలంటరీ వ్యవస్థను ప్రతిపాదించేలా



నూతన విధా నం ఉందన్నారు. దీని వలన భవిష్యత్తులో టీచర్ ఉద్యో గాలు భర్తీ కష్టమవుతుందన్నారు. ఇదే జాతీయ నూతన విద్యా విధానం లక్ష్యమని ఆయన ఆరోపించారు. దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తేనే శాశ్వత విద్యా వ్యవస్థ కు మనుగడ ఉంటుందన్నారు.

## గజపతినగరంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ



కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు మల్ల శ్రీనివాసరావు

చోడవరం : మండలంలోని గజపతినగరం గ్రామంలో కొత్త రేషన్ కార్డులను గ్రామ మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు మల్ల శ్రీనివాస రావు చేతులమీదుగా లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. మొత్తం 15 మంది దరఖాస్తు చేసుకోగా పది మందికి మంజూరయ్యాయని, మిగిలిన వారికి మరికొద్ది రోజుల్లో ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్మా డొనేట్ చేయండి .. కరోనా రోగుల ప్రాణాలు కాపాడండి

### వాయిస్ ఆఫ్ విశాఖ సంస్థతో కలిపి అవగాహన కార్యక్రమం



విశాఖపట్నం : రోజు రోజుకీ పెరిగిపోతున్న కోవిద్ 19 పాజిటివ్ రోగుల ప్రాణాలు కాపాడటం కోసం కరోనా నుంచి కోలుకున్న రోగులు ప్లాస్మా దానం చేయాలని తద్వారా వందల ప్రాణాలని కాపాడాలని జి ఎ నారాయణరావు రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పిలుపునివ్వడం జరిగింది. గురువారం 2020కొంతమంది వైద్యులు సంఘ సేవకులు కలిపి ఏర్పాటుచేసిన వాయిస్ ఆఫ్ విశాఖ సంస్థ తో కలిపి డొనేట్ ప్లాస్మా అనే పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజు ఉత్తరాంధ్రలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తద్వారా కరోనా నుంచి కోలుకున్న వ్యక్తులను ప్లాస్మా దానం చేసే విధంగా వాళ్లని అవగాహన కల్పించి తద్వారా ప్రాణాలు కాపాడే విధంగా అందరూ ముందుకు రావాలని కోరడం జరిగింది అలాగే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సెలబ్రిటీస్ తో దీనిపై ప్రచార కార్యక్రమం చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

వాయిస్ ఆఫ్ విశాఖ నుంచి డాక్టర్ జై భారత్ డాక్టర్ వెస్లీ లేపాక్షి డాక్టర్ మురళి ఏం రాజేశ్వరరావు ఏం మదన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు కరోనా నుంచి కోలుకున్న చాలా మంది వ్యక్తులు కూడా పాల్గొని ప్లాస్మా డొనేట్ చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

## సిహెచ్.ఎర్రవరం గ్రామంలో వైయస్సార్ ఆసరా కార్యక్రమం

గొలుగొండ : గొలుగొండ మండలం సిహెచ్.ఎర్రవరం గ్రామంలో వైయస్సార్ ఆసరా వారోత్సవాలు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ ఆసరా ద్వారా మండలంలో 1021 సంఘాలకు 28 కోట్ల 72లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. సిహెచ్.ఎర్రవరం సచివాలయ పరిధిలో 53 సంఘాలలో 591 సభ్యులకు 1 కోటి 67లక్షలు రూపాయలు మంజూరు అయిందని వెలుగు ఏపిఎం గోవిందరావు తెలిపారు.

## చాపరాయి వద్ద వంతెన నిర్మించి కోసంగి, పెద్దపాడు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కిల్లోసురేంద్ర



అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం, సీపీఎం డుంబ్రిగుడ మండల కమిటి ఆధ్వర్యంలో చాపరాయి గెడ్డ వద్ద వంతెన నిర్మించి కోసంగి,పెద్దపాడు గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాము కల్పించాలని సాపరాయి గడ్డ వద్ద కోసంగి,పెద్దపాడు గ్రామస్తులతో ధర్నా చేస్తూ నిరసన తెలపడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఎం రాష్ట్రకమిటి సభ్యుడు కిల్లోసురేంద్ర మాట్లాడుతూ సాపరాయిలో టూరిస్తుల అభివృద్ధికిలక్షలుఖర్చ చేస్తూ చాపరాయి జలపాతం అతిసమీపంలో ఉన్న పెద్దపాడు, కోసంగి గిరిజన గ్రామాలకు గడ్డ దాటివేళ్ళ టకు వంతెన నిర్మించకపోవడం అన్యాయం. వర్షకాలంలో చాపరాయి గడ్డ పొంగడంతో నిత్యావసర వస్తువులు, పండించిన పంటలు కూడ తీసుకువెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

బియ్యం నిత్యావసర వస్తువులు ,పండించిన పంటలు తలమీద మోసుసుంటూ అరచేతిలో ప్రాణం పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గెడ్డ దాటుకుంటూ వస్తున్న గిరిజనులు చాపరాయి జలపాతం వద్ద వంతెన నిర్మాణం వలన డుంబ్రిగుడ మండలం కోసంగి,పెద్ద పాడు మరియు అరకువేలిమండలానికి చెందిన వట్రా, తెంగడవలస,తోటవలస, బుడియవాల్స గ్రామాలకు రోడ్ సదుపాయాము కలుగుతుంది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సాపరాయి జలపాతం వద్ద వంతేన నిర్మించి రహదారి సదుపాయాము కల్పించాలని కోసంగి, పెద్దపాడు గ్రామస్తులతో సాపరాయి గడ్డలో మునికి గ్రామస్తులతో ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండలనాయకులు యెస్బి.పోతురాజు. గిరిజన సంగం కార్యదర్శి టి.సూర్యనారాయణ.మండలం నాయకులు పి.సత్యనారాయణ పోతాంగి పంచాయితి నాయకులు పి.ధోన్ను. పెద్దపాడు గ్రామస్తులు పి.సంధ్య పి.కేశవరావు. పి.ఆసు.కోసంగి గ్రామస్తులు పి.అర్జున్ గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## జివియంసి భీమిలి జోన్ మూడవవార్డు లో నరేంద్రమోడీ 70వ జన్మదినోత్సవం వేడుకలు



భీమునిపట్నం: దేశ ప్రధాని నరేంద్రమోడీ 70 వ జన్మదినోత్సవాన్ని జివిఎంసి భీమిలి జోన్ మూడవవార్డు అధ్యక్షులు డాక్టర్ సత్తరవు వాయునందన రావు, కార్యవర్గ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో నరేంద్రమోడీ కి మంచి ఆరోగ్యం సిద్ధించాలని, మోదీ పాలనలో భారతదేశం మరింత అభివృద్ధి చెందాలని పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు లలిత చేతులమీదుగా ఉత్తరాంధ్ర నరేంద్రమోడీ సేవా సంఘం ఆవిష్కరించారు. మోడీ 70 వ జన్మదినం సందర్భంగా బీజేపీ మాస్కులు ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరాడ శంకరరావు ఆవిష్కరించి అందరికి పంపిన్రు పంపిణీ చేశారు. కరోనా లక్డౌన్ కాలంలో సేవలు అందించిన ప్రెస్ క్లబ్ విలేకరులకు, పీపుల్స్ పవర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు సేవా పురస్కారాలు అందచేశారు. ఈ సందర్భంగా వాయునందన రావు మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపుమేరకు సేవా సప్తాహం కార్యక్రమంలో భాగంగా వారం రోజులు ప్రతీ రోజు ఒక కార్యక్రమం చేయడం జరుగుతున్నదని అన్నారు. మోడీ పాలనలో దేశం ఎంతో పురోగాభివృద్ధి సాధించిందని, ప్రపంచ దేశాలు సైతం మన సాంప్రదాయాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. నేటి యువతరానికి మోడీ పరిపాలన నచ్చి పార్టీ లో చేరుతున్నారని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొరాడా శంకర్రావు ,నగర ఎస్సి మోర్చా ఉపాధ్యక్షుడు కోడూరు సంజీవరావు, పార్టీ సీనియర్ నాయకులు పోతిన. జై కృష్ణ, 1,2,4 మహిళా నాయకులు, లీలావతి, గనివాడ పార్వతి, పరిమళ, బీజేపీ నాయకులు రాజ్ పురోహిత్ కుమార్, పల్లా భరత్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలు సాధించలేని ఇంజనీర్లపై ప్రాజెక్టు అధికారి ఆగ్రహం



పాడేరు : నిర్దేశించిన వ్యయ లక్ష్యాలను సాధించలేని ఇంజనీరింగ్ అధికారులపై సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ సలిజామల ఆగ్రహం వ్యక్తం చేసారు. గురువారం ఐటిడి ఏ కార్యాలయపు సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, పిఐయు ఇంజనీరింగ్ విభాగం, వ్యవసాయ శాఖ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వై ఎస్ ఆర్ హెల్త్ క్లీనిక్స్ ల సమస్యలపై సమీక్షించారు. భవన నిర్మాణాలకు తలెత్తిన భూమి సమస్యలు, అవసరమైన భూమి ఎక్కడ లేదు అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలకు అవసరమైన భూమి సమస్యలను పరిష్కరించి భూమిని కేటాయించాలని ఆర్ డి ఓ ను ఆదేశించారు. ఏ గ్రామంలో గ్రామ సచివాలయం , రైతు భరోసా కేంద్రం , వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ నిర్మించాలో దిశ నిర్దేశం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అనుసంధానంతో చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు నిర్మాణపు పనుల పరోగతి, ఎం. బుక్ రికార్డు, చెక్ మెజర్మెంట్లు సక్రమంగా చేసి వ్యయ లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లకు సకాలంలో చెల్లింపు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారని, ఇంక్రిమెంట్లు నిలుపుదల చేయడానికి వెనుకాడనని హెచ్చరికలు జారీ చేసారు.వారానికి డి. ఇ పరిధిలో ఎంత ఖర్చు చేయాలో లక్ష్యాలను నిర్దేశించారు. వచ్చే సోమ వారానికి రూ.17 కోట్లు ఖర్చు చేయాలని ఆదేశించారు. ప్రతీ మండలానికి ఐదుగురు ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ నియమించారని, పనులు జాప్యం జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ కె. లక్ష్మి శివ జ్యోతి, పంచాయతీ రాజ్ ఎస్. ఇ. జి. సుధాకర రెడ్డి , గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ కెవి ఎస్ ఎన్ కుమార్, పంచాయతీ రాజ్ ఇఇఆర్. కుసుము భాస్కర్, పిఐయుఇఇ, శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ డి.ఇలు డివిఆర్ఎం.రాజు, అనుదీప్, పంచాయతీరాజ్ డి ఇ కొండయ్యపడాల్, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అత్యుత్తమమైన సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ ఆదేశం



విశాఖపట్నం : గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అత్యుత్తమమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు వారంలో రెండు దినములు గ్రామీణ ప్రాంతాల సందర్శనలో భాగంగా గురువారం ఆయన భీమునిపట్నం నియోజకవర్గంలోని పద్మనాభం, ఆనందపురం మండలాల్లోని గ్రామ సచివాలయాలు, వై.యస్.ఆర్. రైతు భరోసా కేంద్రాలు, వై.యస్.ఆర్. హెల్త్ క్లినిక్ ల నిర్మాలను ఆయన సందర్శించి పరిశీలించారు. గ్రామ సచివాలయ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో కావలసిన వసతులన్నీ ఉన్నాయా లేదా సిబ్బందిని అడిగి తెలుసుకొని, ఏమైనా అవసరం ఉన్నాయా, ఉంటే ఆ వివరాలను తెలియజేయాలని తెలిపారు. సిబ్బంది అందరూ ప్రతీరోజు వస్తున్నారా లేదా అని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని అడుగగా ప్రతీ రోజు వస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. అనంతరం సచివాలయంలోని రిజిష్టర్లను పరిశీలించి, ఎవరెవరు ఏ ఏ పనులు చేస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎన్ని వీధులు ఉన్నాయని, పారిశుద్ధ్యం పనులు జరుగుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలను గుర్తించారా అని పంచాయితీ కార్యదర్శిని ఆయన అడుగగా గ్రామంలో 9 వీధులు ఉన్నాయని, తడి చెత్త, పొడి చెత్తలను వేరుచేస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి కలెక్టర్ కు వివరించారు. అన్ని వీధులు, కాలువలను శుభ్రపరచి బ్లీచింగ్ చల్లుతున్నట్లు కార్యదర్శి తెలిపారు. ఉదయం 5 గంటలకు వచ్చి 15 దినములు అన్నింటిని గమనించి అక్కడి సమస్యలను ఎంపిడిఓకి తెలియజేయమని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామ సచివాలయ సిబ్బంది అందరికీ పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని, ఎవరెవరు ఏమి చేయాలో చెప్పాలని ఎంపిడిఓను ఆదేశించారు. మరోసారి సచివాలయాన్ని సందర్శించిన నాటికి అడిగిన ప్రతి ప్రశ్నలకు సచివాలయ సిబ్బంది సమాధానాలు చెప్పాలన్నారు. అనంతరం అక్కడ నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవనాన్ని సందర్శించి పరిశీలించి ఎన్ని దినాల్లో పూర్తి అవుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ ను అడిగి తెలుసుకున్నారు. అన్ని సేవలు గ్రామ సచివాలయాల్లో అందుబాటులోకి రావాలని ఆదేశించారు. వాలంటీర్లుగా ఉన్న సిబ్బంది అందరూ మీ మీ విధులను పూర్తి స్థాయిలో అవగాహనతో ఉండాలన్నారు. అనంతరం ఆనందపురం మండలం గిడిజాల గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని సందర్శించి సిబ్బందిని వివరాలను అనంతరం జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వై.యస్.ఆర్.రైతు భరోసా కేంద్రాలు, వై.యస్.ఆర్ హెల్త్ క్లినిక్ లు నూతన భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వీటిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ మూడింటికి స్వంత భవనాలను ఈ యేడాదిలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే నెల అక్టోబరు 1వ తేది నుండి సి.సి.రోడ్లు, కాలువలు నిర్మాణానికి అనుమతులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రహదారి సౌకర్యం లేని గిరిజన ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ -3 గోవిందరావు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## 'వైయస్ఆర్ సంపూర్ణ పోషణ'తో.. 'ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్' ఏర్పడుతుంది

**ప్రముఖ సంఘ సేవకులు, ఆధ్యాత్మికవేత్త, వైసీపీ మాజీ యువజన అధ్యక్షుడు విల్లూరి భాస్కర్ రావు**



విశాఖపట్నం : 'వైయస్ఆర్ సంపూర్ణ పోషణ'తో.. 'ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్'' ఏర్పడుతుందని.. ప్రముఖ సంఘ సేవకులు, ఆధ్యాత్మికవేత్త, వైసీపీ మాజీ యువజన అధ్యక్షుడు విల్లూరి భాస్కర్ రావు స్పష్టం చేశారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. పౌష్టికాహారం పట్ల నిర్లక్ష్యం చూపించవద్దని గర్భిణీలకు బాలింతలకు ఆయన హితవు పలికారు. 35వ వార్డు, మేధర్ల వీధిలో ఉన్న గర్భిణీల ఇంటికే తీసుకువెళ్లి.. 'సంపూర్ణ పోషణ'పౌష్టికాహారం ఆయన అందజేశారు. 'సంపూర్ణ పోషణ' పై గర్భిణీలు, బాలింతల్లో.. చైతన్యం తీసుకువచ్చేందుకు ఆయన నడుంబిగించారు. గర్భిణీల ఇంటికే వెళ్లి.. పౌష్టికాహారంపై వారికి అవగాహన కల్పించారు. భావితరాలు ఆరోగ్యంగా ఉండడం కోసం., జగనన్న, సంపూర్ణ పోషణ పౌష్టికాహారం అందిస్తున్నారని వారికి వివరించారు. వారిలో అవగాహన పెంచేందుకు అంగన్వాడీ కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బిజెపి, జనసేన పార్టీ నాయకులు

చోడవరం : చోడవరం పట్టణంలోని భారత ప్రధాని నరేంద్ర మోడీ 70వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక ప్రేమ సమాజం ఆవరణలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దేవరపల్లి నరసింహం (చంటి), టౌన్ అధ్యక్షులు పోతల శ్రీనివాస రావు, జనసేన మండల అధ్యక్షులు రమేష్, టౌన్ అధ్యక్షులు జి.మాలినాయుడు పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ సమాజం లోని వృద్ధులకు పాలు, రొట్టె, బిస్కెట్లను పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణంలోని ప్రముఖ దేవాలయాల్లో మోడీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సాయంత్రం స్వయంభు విఘ్నేశ్వర ఆలయం లో 70 జ్యోతు లను వెలిగించి పూజలు జరిపారు.

ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం రాజు, కొసరే తాతారావు, బిజెపి పార్టీ చోడవరం అసెంబ్లీ కో కన్వీనర్ ఎర్రం శెట్టి గోపి, రవి వరప్రసాద్, దొడ్డి శ్రీను, సీతా హరి బాబు, ఎం తాతాజీ, పి మారుతి, దొడ్డి శివ, రామ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అయిన తొలినాళ్ల నుంచి
## గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

**అరకు ఎంపి గొడ్డేటి మాధవి**



కొయ్యూరు : ఎంపీ అయిన తొలినాళ్ల నుంచి గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అరకు ఎంపి గొడ్డేటి మాధవి అడుగులు వేస్తున్నారు. ఎంపి చొరవతో అరకు పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో సుమారు 80 కిలో మీటర్లు రోడ్ల నిర్మాణ పనులకు కేంద్రం 863.98 కోట్లు కేటాయించింది. మన్య ప్రాంతంలో రోడ్ల నిర్మాణం కొరకు 863.98 కోట్లు కేంద్రం ద్వారా కేటాయించగలిగారు. ఇందులో ప్రధానంగా పాడేరు నుంచి గుండిగుడా వరకు ఎన్హెచ్516ఇ పేరిట 49.37 కిలో మీటర్లకు గాను రూ.561.77 కోట్లు, సాలూరు నుంచి గజపతిపురం వరకు ఎన్హెచ్26 పేరిట 32.03 కిలో మీటర్లు గాను రూ.221.40 కోట్లు, సాలూరు పట్నం వద్ద బైపాస్ రోడ్డు నిర్మాణం కొరకు ఎన్హెచ్26 5.92 కిలో మీటర్ల గాను 70.81 కోట్లు మంజూరు చేయించారు. కాగా ఈ రడ్ల శంకుస్థాపన పనులు ఈ నెల 18న జరుగుతున్నాయన ఎంపి తెలిపారు. త్వరలో ఈ రోడ్ల నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని తెలిపారు.

## ఘనంగా ప్రధాని మోదీ పుట్టిన రోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బీజేపీ నేతలు

కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు వేడుకలు మండల బిజెపి అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ను కట్ చేశారు. సేవాసప్తాహంలో భాగంగా దేశం మొత్తం మీద వారం రోజుల పాటు జరిగే వేడుకలలో ప్రజలకు నరేంద్రమోదీ జీవిత విశేషాలను తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఏజెన్సీ గిరిజన నాయకులకు రాష్ట్ర కార్యవర్గంలో అధిక ప్రాధాన్యత ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన లోకులగాంధీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చ అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చ కార్యదర్శి కూడా కృష్ణారావు. నాయకులు కూడా నూకరాజు, రీమల చంద్రరావు, కొర్రు నూకరాజు, దేముడు వీరబాబు, మంగతల్లి, కొర్రా కొండబాబు నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు చికిత్స



గొలుగొండ : గొలుగొండ మండలం చోద్యం గ్రామంలో పశుసంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో రిలయన్స్ పౌండేషన్ వారి సహకారంతో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువులకు గొర్రెలకు, మేకలకు అధిక సంఖ్యలో వివిధ వ్యాధులకు చికిత్స చేశారు. ముఖ్యంగా ప్రస్తుతం ఎల్సిడి ఎక్కువగా ఉన్నందున వాటికి ట్రిట్మెంట్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. చిన్న పెయ్యలకు, దూడలకు నట్టల మందులు ఇవ్వడం జరిగింది. చూడి పశువులకు చూడిని పరిశీలించారు. సుమారు 80 పశువులకు వివిధ చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్.గణేష్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కేడిపేట వెటన్నరీ డాక్టర్ ఆర్.ప్రతాప్కుమార్, చోద్యం, లింగంపేట పశువైద్య సహాయకులు, గ్రామ పెద్దలు సుర్ల బాబ్జి, రాజు, పోతల సత్తిబాబు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా లలితా సహస్ర హోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి తొలిపావాంచ వద్ద కొలువైయున్న కనకదుర్గమ్మవారి ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురష్కరించుకొని గురువారం లలితా సహస్రహోమం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఉదయం 10 గంటలకు పండితులు గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం హోమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.11 గంటలకు పూర్ణహుతి నిర్వహించారు.వేద పండితులు వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు ప్రయాగ రాం బాబు, చల్లపల్లి.ప్రసాద్ శర్మ. కొంపెల్ల మూర్తి, కూచిబొట్ల ప్రసాద్ తదితరులు నిర్వహించారు.

## ప్రతి మహిళా ఆర్థిక అభివృద్ధి చెందాలి

**- ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు - ఘనంగా ముగిసిన వైయస్సార్ ఆసరా వారోత్సవాలు**



దేవరాపల్లి : రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధి చెందాలన్న జేయంతోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్ మాడుగుల శాసనసభ్యుడు బూడి ముత్యాల నాయుడు అన్నారు. గురువారం జరిగిన వైయస్సార్ ఆసరా ముగింపు వారోత్సవాల్లో భాగంగా వైయస్సార్ క్రాంతి పథం ఏపీఎమ్ బి.డి.తిలక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక వారాడ నారాయణమూర్తి జలాశయం అతిథిగృహం వద్ద నుండి శ్రీ మహేశ్వరి థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం థియేటర్ ఆవరణంలో ఎమ్మెల్యే బూడి మాట్లాడుతూ, గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలుకు పూర్తిగా మోసం చేసిందని, నాడు పాదయాత్రలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏదైతే హామీ ఇచ్చారో మాట తప్పను మడమ తిప్పను అన్న విధంగా డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు వైయస్సార్ ఆసరా మొదలగు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూర్చే విధంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పనితీరుపై విమర్శలు గుప్పించారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కర్రీ సత్యం, వరదపురెడ్డి లలితా నాయుడు, ఇందిర క్రాంతి పథం సీసీలు ఎల్. నాయుడు, కే. శ్రీను, జి. ఈశ్వరమ్మ, యు. శ్రీను, టీ.సత్యనారాయణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు తొలగించడం
## చాలా హేయమైన చర్య : గంటా నూకరాజు


భీమునిపట్నం : స్థానిక టీడీపీ కార్యాలయం లో భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. ముఖ్యంగా సామాన్యులను దృష్టిలో పెట్టుకొని నాటి గత ప్రభుత్వం చంద్రన్న భీమా పథకాన్ని రూపొందిస్తే, ఆ పథకం ద్వారా ప్రతీ రేషన్ కార్డులో ఉండే 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఈ పథకం అమలయ్యే విధంగా చేశారని, ప్రతీ ఒక్కరూ ఈ పథకం ద్వారా లబ్ది పొందారని గంటా నూకరాజు అన్నారు. నాడు ప్రజల చెంతకు బాగా చేరువయ్యే పథకం ఏదైనా ఉందంటే అది చంద్రన్న భీమా పథకం అని అన్నారు. నాడు 49 సంవత్సరాల లోపు సహజ మరణం పొందితే 2లక్షల రూపాయలు, 49 నుండి 60 సంవత్సరాల లోపు సహజ మరణానికి 30వేల రూపా యలు, 60 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు మరణిస్తే 5లక్షల రూపాయలు, ప్రమాదంలో అంగవైకల్యం చెందితే 2 లక్షల రూపాయలు భీమా జి.ఓ ప్రకారం ఆయొక్క బాధితులకు రెండు వారాలులోగా మొత్తము పరిహారం అందేదని గంటా నూకరాజు అన్నారు. కానీ నేడు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఎంతో ఉపయోగ పడే ఈ పథకానికి తూట్లు పొడిచి కేవలం రేషన్ కార్డులో ఒక్కరికి మాత్రమే లబ్దిపొందేవిధంగా చేయడం సరైన నిర్ణయం కాదని అన్నారు. గతంలో చంద్రన్న భీమా పథకంలో ఏ విధంగా అయితే పరిహారం అందేదో ఆవిధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ కమిటీ డిమాండ్ చేయడమైనదని గంటా నూకరాజు అన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా లక్షా అరవై వేల రేషన్ కార్డులు తొలగించారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వకపోగా గతంలో ఉన్న రేషన్ కార్డులు తొలగించడం చాలా హేయమైన చర్య అని వెంటనే రద్దుచేసిన రేషన్ కార్డులను పునరుద్ధరణ చేయాలని గంటా నూకరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మారోజు సత్యవరప్రసాద్, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పల నాయుడు, కాసరపు ఎల్లాజి, అప్పికొండ నూకరాజు, కొక్కిరి అప్పన్న, దాసరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పాలాభిషేకాలు

**- మహిళల ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలి**

**- చోడవరంలో వైయస్సార్ ఆసరా వారోత్సవ సంబరాల్లో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ**



మహిళా సమైక్య సభ్యులకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : చోడవరం పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వర ఆలయం ఆవరణలో వైయస్సార్ ఆసరా వారోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళ సమాఖ్య సభ్యులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బంది గా ఉన్నప్పటికీ పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మహిళా అక్కాచెల్లెళ్లకు ఆసరా పథకం ద్వారా నాలుగు విడతల్లో బ్యాంకు రుణం చెల్లించడం జరుగు తుందన్నారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అనంతరం ఆసరా చెక్కును మహిళా సమైక్య సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, వైసిపి సీనియర్ నాయకులు పల్లా నరసింహారావు, శరగడం సిమ్మి నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ జి.శంకర్రావు, మారిశెట్టి శ్రీకాంత్, బొడ్డేడ సూర్య నారాయణ, చందు రాంబాబు, ఓరుగంటి నెహ్రూ, శరగడం నాగేశ్వరరావు, సూరిశెట్టి నాగ దుర్గ గోవిందా, అల్లాడ భవాని, బీ శ్యామల, అప్పికొండ లింగబాబు, ఎం సోమినాయుడు, వివిధ గ్రామాలకు చెందిన మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదినం సందర్భంగా పరవాడలో సరుకులు పంపిణీ



పరవాడ : భారత ప్రధాని మంత్రి శ్రీ నరెంద్ర మోడి జన్మదిన వేడుకలు శుభసందర్భంగా పేదవాళ్ళుకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు, బియ్యం 5 కేజీలు, 2 కేజీలు కందిపప్పు, పంచదార 2 కేజీలు, నూనె 2 కేజీలు, మాస్కులు పంపిణీ చేశారు, బిజెపి గ్రామిణీ జిల్లా అధ్యక్షుడు గండి వెంకట్ సత్యానారాయణ రావు పాల్గొన్నారు, ఇలాంటి ప్రధాని భారత్ దేశానికి అవసరం అలాగే వారం రోజుల్లో సేవా కార్యక్రమాలు బిజెపి పార్టీ ఆదేశాల మేరకే పార్టీ కార్యకర్తలు సొంత వ్యయంతో ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో బొద్దపు వెంకటరమణ, మంగయ్య నాయుడు, పరమేస్, ముత్యాల అప్పారావు,పట్టా ప్రసాద్, నాయుడుతదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 4 సంవత్సరాలలో కడప నగర రూపురేఖలు మారుస్తాము

**- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో మురికి రహిత నగరంగా కడప పట్టణం**

**- ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలు శుభ్రంగా ఉంచుకోవాలి**

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్బి అంజాద్భాష**



కడప : రాబోయే నాలుగు సంవత్సరాలలో కడప పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నగర రూపురేఖలు మార్చడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి. అంజాద్భాష పేర్కొన్నారు.

గురువారం ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌస్ నగర్, గంజికుంటకాలనీలలో నీరు నిలిచిన ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల నగరంలోని కొన్ని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయన్నారు. నగరంలో కొంతమంది పెద్ద పెద్ద డ్రై న్ లను ఆక్రమించి ఇల్లు నిర్మించుకోవడంవల్ల వర్షపు నీరంతా బయటికి వెళ్లకుండా రోడ్లపైకి వస్తుందన్నారు. కావున కొత్తగా ఇంటి నిర్మాణాలు చేపట్టే వారు తప్పకుండా నగరపాలక సంస్థ వారి ప్లాన్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్లాన్ లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడితే అవి తొలగించడం జరుగుతుందన్నారు. కడప పట్టణంలోని నివాస ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉన్నాయని ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలంలో ఎత్తి పెంచుకుని నీరు నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నివాస ప్రాంతాలలో ఉన్న ఖాళీ స్థలాల లో ఎత్తు పెంచకపోతే వారికి నోటీసులు అందజేసి జరిమానా విధించాలని మున్సిపల్ అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ కేవలం వారం పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. పట్టణంలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థలాలు కొనుగోలు చేసి ఏళ్ళతరబడి అక్కడ నిర్మాణాలు చేపట్టకుండా మంచి ధరల కోసం వాటిని ఖాళీగా వదిలేయడం జరిగిందన్నారు. ఈ కాళీ స్థలాలు చాలా తగ్గు ఉండటం వల్ల నీరంతా చేరిందన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఇది పేదలు నివసించే ప్రాంతమని ఇక్కడ దోమలవల్ల ప్రజలు అనారోగ్యానికి గురైతే వారు కోలుకునే పరిస్థితి లేదన్నారు. కావున నగరపంచాయతీలో ని ఆమెనిటేస్ ప్లానింగ్ సెక్రటరీలు వాళ్ల ప్రాంతాలలో ఉండే ఖాళీ స్థలాలను గుర్తించి ఖాళీ స్థలాలను ఎత్తు పెంచుకునే విధంగా ఓనర్ లకు రెండు మూడు రోజులలో నోటీసులు పంపాలన్నారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రభుత్వానికి 380 కోట్ల రూపాయలతో ప్రపోజల్ పంపడం జరిగిందన్నారు. దీంతో ముఖ్యమంత్రి వర్యులు స్పందించి కడప నగరానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి కడప నగరాన్ని రాబోయే నాలుగు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చేయడం జరుగు తుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సిసి రోడ్లు, సిసి డ్రై న్ లకు 150 కోట్ల రూపాయలు ప్రపోజల్ పంపామన్నారు.14వ ఫైనాన్స్ నిధులు 50 కోట్ల రూపాయలతో నగరంలోని అన్ని డివిజన్లు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కరోనా మహమ్మారి వల్ల అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో కొంత జాప్యం జరిగిందని ఇక వెంటనే కాంట్రాక్టర్లను పిలిపించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని అధికారులకు సూచించడం జరిగింద న్నారు.27 వ డివిజన్ గౌస్ నగర్ లో కోటి 48 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు పూర్తయ్యాయన్నారు. త్వరలో ఈ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు.57 లక్షల రూపాయలతో కేసీ కెనాల్ ఇరువైపులా రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులు కూడా వారం పది రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నా బాధ్యతగా కడప నగరాన్ని ఒక సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కడప నగరాన్ని మురికి రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అప్పట్లో 74 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కడప నగరాన్ని నాలుగు జోన్లుగా విభజించి డం జరిగిందని 74 కోట్ల రూపాయలతో మొదట 3,4 జోన్లలో డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగిందన్నారు. 3, 4 జోన్లలో 90శాతం మాత్రమే పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన బ్యాలెన్స్ పనులకు సంబం ధించి 128 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని ఈ పనులు కూడా త్వరలో పూర్తి చేయడం జరుగుతుం దన్నారు.1,2 జోన్ లకు సంబంధించి అవసరమైన నిధులకు డీపీఆర్ తయారు చేయాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు.1, 2 జోన్ లకు సంబంధించి సుమారు 400 కోట్ల రూపాయలు నిధులు అవసరమవుతాయని డి పి ఆర్ లో గుర్తించడం జరిగిందన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి నగరంలో పూర్తిస్థాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అమృత్ పథకం కింద పట్టణంలో ప్రజలకు 24 గంటలు నీటి సరఫరా చేసేందుకు 12 జి ఎల్ ఎస్ ఆర్ లు నిర్మించి 24 గంటలు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నగరంలో బ్రిటిష్ కాలంలో వేసిన వాటర్ పైపులు ఉన్నాయని ఇవి మరమ్మతులకు గురికావడంతో వీటిని తొలగించి కొత్త పైపులు వేయడం జరుగుతుందన్నారు. కడప నగరాన్ని ఒక పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన తిరుమల తొలి గడప దేవుని కడప ఉందన్నారు. మరియు అమీన్ పీర్ దర్గా, క్యాథలిక్ చర్చి ఉన్నాయన్నారు. కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని ఇక్కడ హిందువులు ముస్లింలు క్రైస్తవులు సోదర భావంతో కలిసిమెలసి ఉంటారన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పాత కడప చెరువును 55 కోట్ల రూపాయలతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పాత కడప చెరువు నందు ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేసి, పర్యాటకుల సందర్శన కొరకు బోటింగ్ ఏర్పాటు, ఈ ప్రాంతాన్ని మంచి ఆహ్లాదకర వాతావరణం తో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.15 కోట్ల రూపాయలతో బుగ్గవంక రోడ్డు కిరువైపులా సర్వీస్ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఆదివారం సర్వీస్ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో కడప నగరంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నగర రూపురేఖలు మార్చడం జరుగుతుందని ఇందుకు ప్రజల సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లవన్న, ఎం హెచ్ వో శ్రీనివాస్ రెడ్డి, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, 31వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అజ్మతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు దిశగా జగనన్న ప్రభుత్వం

*- 44వార్డులో వై.యస్.ఆర్ చేయూత ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన కిరాణా షాపులు ప్రారంభం*



అక్కయ్యపాలెం: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు పరిచే దిశగా సీఎం జగన్ మోహన్ రెడ్డి నిరంతరం ప్రజాసక్షేమం కోసం శ్రమిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు తెలియజేశారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వార్డు రామచంద్ర నగర్, ఎం టి సి పాలెంలో వై.యస్.ఆర్ చేయూత ఆర్థిక సహాయంతో కిరాణా షాపులను విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే దిశలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి పథకంలో మహిళలుకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.

మహిళలను అన్ని రంగాలలో ముందు నడిపించాలని ముఖ్య ఉద్దేశంతో అమ్మఒడి, వై.యస్.ఆర్ చేయూత,కాపు నేస్తం,వై.యస్.ఆర్ ఆసరా,ఇళ్ల పట్టాలు లాంటి అన్ని కార్యక్రమాలు మహిళలకే నేరుగా అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ,మాజీ కార్పొరేటర్ బానాల శ్రీను,44వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

ములగాడ: ట్రాన్స్ఫార్మర్స్ 74, 44, 189 నక్కవానిపాలెం ఆర్.టి. సి డిపో ఎదురుగా ఉన్న కొండప్రాంతం పరిధిలో గత కొద్దిరోజులుగా లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విద్యుత్ వినియోగదారులకు శు క్రవారము, శనివారములలో ఉదయం 09:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు పాతవైర్లు స్థానంలో కొత్తవైర్లను ఏర్పాటు చేయుటకు విద్యుత్ శాఖ వారు నిర్ణయించిందని ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్ అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీహరిపురం తెలిపారు. పైన పేర్కొన్న ట్రాన్స్ఫార్మర్ పరిదిలో గల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, దింతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది అని అన్నారు. ఈ విషయాన్నివిద్యుత్ వినియోగదారులు గమనించగలరని విద్యుత్ అధికారి ఓ ప్రకటన ద్వారా తెలియజేసారు.

## అనంతగిరి మండలంలో

# పెరుగుతున్న కరోనా కేసులు

అనంతగిరి : పిహెచ్‌సి పరిధిలో నలుగురికి కరుణ నిర్ధారణ అయింది. ఎంపిహెచ్ఈఓ అనంతగిరి సచివాలయంలో, అలాగే కాశీ పట్టణంలో ఒక మహిళకు, ఒక యువకుడికి కరోనా నిర్ధారణ అయింది.

## జివియంసి భీమిలి జోన్ రెండవవార్డు లో

# ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ రెండవ వార్డు కుమ్మరి వీధిలో గల రామాలయం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 70వ జన్మదిన సందర్భంగా దేవాలయం లో 2వార్డు అధ్యక్షులు గుజ్జు. రాము ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం.నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ బీజేపీ నాయకులు ఉప్పాడ అప్పారావు, ప్రధాన కార్యదర్శి శీరపు. రామలక్ష్మి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గుజ్జు గుణాదేవి,వైస్ ప్రెసిడెంట్ చేట్ల. త్రినాధ్ రెడ్డి, కార్యదర్శి తమ్మిన ఉమా దేవి, ఉపాధ్యక్షులు చేట్ల సులోచన, తోనంగి రాము, ఉప్పాడ గురుమూర్తి, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్మా డొనేట్ చేయండి... కరోనా రోగుల ప్రాణాలు కాపాడండి ..

**- వాయిస్ ఆఫ్ విశాఖ సంస్థతో కలిపి అవగాహన కార్యక్రమం.**




విశాఖపట్నం: రోజు రోజుకీ పెరిగిపోతున్న కోవిడ్ 19 పాజిటివ్ రోగుల ప్రాణాలు కాపాడటం కోసం కరోనా నుంచి కోలుకున్న రోగులు ప్లాస్మా దానం చేయాలని తద్వారా వందల ప్రాణాలని కాపాడాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి ఎ నారాయణరావు పిలుపునిచ్చారు. గురువారం నగరానికి చెందిన వైద్యులు, సంఘ సేవకులు కలిపి ఏర్పాటుచేసిన వాయిస్ ఆఫ్ విశాఖ సంస్థ తో కలిపి డొనేట్ ప్లాస్మా అనే పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజు ఉత్తరాంధ్రలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తద్వారా కరోనా నుంచి కోలుకున్న వ్యక్తులను ప్లాస్మా దానం చేసే విధంగా వాళ్లని అవగాహన కల్పించి తద్వారా ప్రాణాలు కాపాడే విధంగా అందరూ ముందుకు రావాలని కోరడం జరిగింది అలాగే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సెలబ్రిటీస్ తో దీనిపై ప్రచార కార్యక్రమం చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

వాయిస్ ఆఫ్ విశాఖ నుంచి డాక్టర్ జై భారత్ డాక్టర్ వెస్లీ లేపాక్షి డాక్టర్ మురళి ఏం రాజేశ్వరరావు ఏం మదన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు కరోనా నుంచి కోలుకున్న చాలా మంది వ్యక్తులు కూడా పాల్గొని ప్లాస్మా డొనేట్ చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు

# మహిళా సాధికారతే సీఎం జగన్ లక్ష్యం

**కేంద్ర మాజీ మంత్రి, జిల్లా వైయస్సార్ సిపి అధ్యక్షురాలు డా.కిల్లి కృపారాణి**



ఇచ్ఛాపురం : మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కొత్తగా తలపెట్టిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 11వ తేదీన ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యంత ఆనందోత్సాహాల నడుమ వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు ముగింపు గురువారం ఇచ్ఛాపురం నియోజకవర్గం మున్సిపల్ ఆవరణంలో కేంద్ర మాజీ మంత్రి, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డా. కిల్లి కృపారాణి ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్సార్ చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన వైయస్ఆర్ ఆసరా పథకంపై అక్క చెల్లెమ్మ లతో ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పిరియా సాయి రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజక వర్గం ఏరియా కో ఆర్డినేటర్ , ఏపీఎం లు SHG గ్రూప్స్ అధ్యక్షులు ఇతర అధికారులు , మరియు పలువురు నియోజక వర్గ వైసీపీ నాయకులు,పెద్దలు పాల్గొన్నారు.. అనంతరం జగనన్న చిత్రపటానికి అక్క చెల్లెమ్మలు అందరూ కలిసి జగనన్న నా దేవుడు అంటూ ప్లకార్డులు తో నినాదాలు చేస్తూ పాలాభిషేకం చేశారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి పెరియార్ ఇ.వి.రామసామి

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ**



విశాఖపట్నం : అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి పెరియార్ ఇ.వి.రామసామి అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. పెరియార్ 141 వ జయంతి సందర్భంగా బీచ్ రోడ్ లో గల ఆయన విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జె వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ పెరియార్ జీవితాంతం దక్షణభారత దేశ ప్రజల యొక్క ఆత్మగౌరవాన్ని ఇనుమడింప జేసే విధంగా కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా అణగారిన వర్గాలు ఎస్సి, ఎస్టీ వారి ఆత్మ గౌరవం కోసం ఆనాడు ఉన్నట్టు వంటి మనువాదా బావజాలనికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన ఘనత పెరియార్ కు దక్కుతుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలు స్వతంత్ర భారతదేశంలో చేరడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. దక్షిణాది ప్రజలపై బలవంతంగా హిందీని రుద్ద డాన్ని పెరియార్ వ్యతిరేకించారు. బహుజనులకు రాజ్యాధికారం దక్కడానికి విశేష కృషి చేశారన్నారు. పెరియార్ ఆనాటి పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షురాలు ఎ.విమల,నగర కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, జి.వామన మూర్తి, ఎం.మన్మదరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎన్.అప్పారావు, ఎ.రవి, టి.వి.రావు, ఎం.శ్రీనివాసరావు, బా.నా.స, ప్రతినిధులు రాంప్రభు,ఎన్.బిమూర్తి,విజ్ఞానంద్ తదితరులు పాల్గొన్నారు.

# 53వవార్డులో వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు




కంచరపాలెం : జీవీఎంసీ 53 వ వార్డు మర్రి పాలెం పరిధి గ్రీన్ గార్డెన్స్ వద్ద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుసా రామలక్ష్మి ఆధ్వర్యం లో సచివాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు అందరితో వైయస్సార్ ఆసరా వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి 53వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి బర్క త్ అలీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బర్కత్ అలీ మాట్లాడుతూ ఈనాడు మహిళలు స్వయం శక్తితో జీవిస్తున్నారు అంటే దానికి కారణం ముక్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి నని అన్నారు.

రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో శరవేగంగా అభివృద్ధి సాధిస్తూ ముందుకు తీసుకు వెళ్తారని పేర్కొన్నారు. అనంతరం 53వ వార్డు సి,ఓ, దొర డ్వాక్రా మహిళలు, అర్పి లు, సచి వాలయా సిబ్బంది వాలంటరీ తో కలిసి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వార్డు లో అర్.పి లుకు రామలక్ష్మి ఆధ్వర్యం లో సన్మానించారు.

కార్యక్రమంలో 53వ వార్డు నాయకులు షేక్ బాబ్జీ,మారే ఝన్సీ , నెట్టిమి ఉదయ్ భాస్కర్, నెట్టిమి అనిల్ కుమార్ షేక్ నబి, రామారావు, హనుమంతు, తమస్,అనిల్,దావూద్,గిరీష్, ధనలక్ష్మి,చిన్న, మదీనా, విశాఖ ఉత్తర నియోజిక వర్గం సోషల్ మీడియా ఇంఛార్జి సూర్యనారాయణ మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సీఎం జగనన్న పాలనలో

# మహిళలే మహారాణులు

**- వైయస్ఆర్ ఆసరా వారోత్సవాలులో భాగంగా 43వవార్డులో భారీ బైక్ ర్యాలీ**

**- ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు**




అక్కయ్యపాలెం : ప్రస్తుతం రాష్ట్రంలో సీఎం జగనన్న సారథ్యంలో నడుస్తున్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాదని రాష్ట్ర మహిళలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన ప్రభుత్వం గా మహిళా ప్రభుత్వమని, జగనన్న మహిళా పక్షపాతిఅని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు మహిళల పట్ల తనకున్న గౌరవాన్ని కేకే రాజు తెలియజేశారు. వై.యస్.ఆర్ ఆసరా వారోత్సవాలులో భాగంగా గ్రేటర్ విశాఖ 43వార్డు వైయస్సార్సీపి కార్పొరేటర్ అభ్యర్థి పి.ఉషశ్రీ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం 80ఫీట్ రోడ్డులో వై.యస్.ఆర్ ఆసరా లబ్ధిదారులతో బైక్ ర్యాలీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని బైక్ ర్యాలీని ప్రారంభించారు. 80 ఫీట్ రోడ్డు మొదలుకొని కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం కే కే రాజు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడానికి ముఖ్య కారకులైన మహిళామణులకు ధన్యవాదాలు తెలియజేశారు. దివంగత మహానేత రాజన్న రాజ్యంలో మహిళలకు పెద్దపీట వేశారని మహానేత ఆశయాలకు అనుగుణంగా ఏర్పడిన జగనన్న ప్రభుత్వం లో మహిళలే మహారాణులు అని కేకే రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ,మాజీ కార్పొరేటర్ బానాల శ్రీను,దుప్పలపూడి శ్రీనివాస్,గంగామహేష్,పద్మాశేఖర్, సంతోష్, ఖాదర్,సతీష్,అలివేణి43,44 వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కలెక్టర్ ఆమ్రపాలి సత్యసాయి విద్యార్థినే



విశాఖపట్నం : ప్రధానమంత్రి కార్యాలయం లో డిప్యూటీ సెక్రటరీగా నియమితులైనందుకు కె ఆమ్రపాలి ఐఏఎస్, (శ్రీ సత్య సాయి విద్యా విహార్ యొక్క పూర్వ విద్యార్థి ను) అభినందించిన శ్రీ సత్య సాయి విద్యావిహార్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ " ప్రదమైన ప్రధానమంత్రి కార్యాలయంలో (పిఎంఒ) డిప్యూటీ సెక్రెటరీ గా నియామకం పట్ల కె ఆమ్రపాలి ఐఏఎస్, ప్రతిష్టాత్మకమైన నియామకం పట్ల విశాఖపట్నం శ్రీ సత్యసాయి విద్యా విహార్ స్కూలు యొక్క పాలకమండలి, ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఆమ్రపాలి ను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె ప్రతిష్టాక్మరమైన నియామకం మొత్తం శ్రీ సత్యసాయి విద్యా విహార్ కే ఎంతో గర్వకారణం మరియు గర్వించదగ్గ విషయం అని వారు చెప్పారు.

ఆమ్రపాలి తన మొత్తం పాఠశాల విద్యను శ్రీ సత్య సాయి విద్యా విహార్, విశాఖపట్నంలో అభ్యసించి పదవ తరగతి 1997 సంవత్సరంలో అద్భుత రీతిలో ఉత్తీర్ణత సాధించారు.

శ్రీ సత్యసాయి విద్యా విహార్ స్కూలు కన్వీనర్ మరియు శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్.జి.చలం, స్కూలు ప్రిన్సిపాల్ అయ్యగారి కౌసల్య, పాలకమండలి సభ్యులు మరియు సిబ్బంది ఆమ్రపాలి యొక్క ప్రతిష్టాత్మక కొత్త నియామకంలో, కొత్త బాధ్యతల్లో ఎన్నో ఘన విజయాలు సాధించాలని, ఆమెకు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులు నిండుగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు.

## 'మహిళలకు పండగ వాతావరణం నెలకొంది'

విజయవాడ : మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. సున్నా వడ్డీ, ఆసరా, చేయూత పథకాల ద్వారా సెంట్రల్ నియోజకవర్గంలోకి పొదుపు సంఘాల మహిళ ఖాతాల్లో 45 వేల కోట్ల రూపాయలు జమయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేటితో వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు ముగియడంతో చివరి రోజు జరిగిన ఈ వేడుకల్లో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, వివిధ డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 28,29,31 డివిజన్లలోని పొదుపు సంఘాల లబ్ధిదారులకు మల్లాది విష్ణు ఆసరా చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. '2019 మార్చి నాటికి బకాయిలు ఉన్న పొదుపు సంఘాలకు నాలుగు విడతల్లో రుణ మాఫీ చేస్తామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోని రాగానే ఇచ్చిన హామీని నిలుపుకున్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలా చేయలేదు.

# వరుణ్ బజాజ్ లో పల్సర్ 125 స్పిట్ సీట్ ఆవిష్కరణ




విశాఖపట్నం : భారతదేశంలో అగ్రశ్రేణి ఆటోమొబైల్ తయారీ సంస్థ బజాజ్ ఆటో వారి సరికొత్త పల్సర్ 125 స్పిట్ సీట్ ని వరుణ్ గ్రూపు చైర్మన్ ప్రభు కిషోరు నేడు సిరిపురం షోరూంలో ఆవిష్కరించారు మరియు దసరా అఫర్లకు కూడా ప్రకటించారు. సరికొత్త పల్సర్ 125 స్పిట్ సీట్ ఈ శ్రేణిలోనే అత్యంత శక్తివంతమైన బైక్. దీనిలో విశాలమైన స్పిట్ సీట్ ని అమర్చడం జరిగింది. 125 సిసి డిటిఎస్-ఐ ఇంజన్, 11.8 పి.ఎస్. పవర్, 10.8 ఎన్.ఎం. టార్క్ సరికొత్త స్పీడ్ గేర్ బాక్స్, ఏంటీ ఫిక్షన్ బ్రష్ లతో కూడిన టెలీస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్ 5 స్టెప్ అడ్జస్టబుల్ నైట్రాక్స్ రియర్ షాక్ అబ్జార్బర్స్, 240 మి.మీ. వెంటిలేటెడ్ ఫ్రంట్ డిస్క్ బ్రేక్, 1350 మి.మీ. వీల్ బేస్, ఏంటీ స్కిడ్ బ్రేకింగ్ సిస్టమ్, ట్యూబ్ లెస్ టైర్లు, ట్యాంక్ పై 3డి లోగో, బ్లాక్ అల్లాయ్ వీల్స్ వంటి అధునాతన సుగుణాలు ఇందులో పొందుపరిచారు.

స్పోర్టీ మోడల్ ని ఇష్టపడే వారి కోసం రూపొందించిన అధునాతన బైక్ ఇది. పల్సర్ 125 స్పిట్ సీట్ డ్రమ్ వెర్షన్ ఆకర్షణీయమైన ఎక్స్ షోరూం ధర రూ.73,203 కే లభిస్తోందని తెలిపారు.

దసరా ఆఫర్లలో భాగంగా ప్రతి బజాజ్ బైక్ కొనుగోలుపై రూ.1750 నుండి రూ.3000 వరకు క్యాష్ డిస్కౌంట్ ను అందిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి బజాజ్ బైక్ కొనుగోలుపై హెల్మెట్ ను మరియు ఏక్ససరీలు ఉచితంగా అందిస్తున్నామని, 5 సం.ల వారంటీ, పాత 2 వీలరకు ఎక్స్ ఛేంజ్ లో రూ.5000 వరకు ఎక్స్ ఛేంజ్ బోనస్ ను ఇస్తున్నామని తెలిపారు. కస్టమర్లు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవలసిందిగా వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్ కోరారు.

అతి తక్కువ డౌన్ పేమెంట్, అతి తక్కువ వడ్డీరేటు, స్పాట్ ఎక్స్ ఛేంజ్, స్పాట్ ఫైనాన్స్, స్పాట్ అప్రూవల్ సదుపాయాలను కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ బజాజ్ సి.ఇ.ఓ. శ్రీనివాస్, వరుణ్ సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా మాజీ ఎంపీ డా.సుబ్బరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

- పేదల పెన్నిధి, నిస్వార్ధపరుడు, సేవాతత్వరుడు, ఆధ్యాత్మికవేత్త మాజీ ఎంపీ డా.సుబ్బరామిరెడ్డి
- ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు యం.డి.రజియాబేగం



ములగాడ: మాజీ రాజ్యసభ సభ్యులు, పారిశ్రామికవేత్త, రాజకీయవేత్త, కళాబంధు, పేదల పెన్నిది, ఆధ్యాత్మికవాదిగా పేరొందిన డా. తిక్కవరపు సుబ్బిరామిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. నగరంలోని సుబ్బిరామిరెడ్డి గెస్ట్ హౌస్‌లో జిల్లా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, పశ్చిమ కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు, ఇంటక్ నాయకులు కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో నిరాడంబరంగా పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ వేడుకలలో భారీ కేక్‌ను కట్ చేసి, మిఠాయిలను పంచి, డా. సుబ్బిరామిరెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలిపారు. నిండు నూరేళ్ళు అష్టఐశ్వార్యాలతో జీవించాలని, రాజకీయంగా ఉన్నత శిఖరాలను అందుకోవాలని, అందుకు ఆ భగవంతుడు శక్తిని ప్రసాదించాలని కోరారు. ఈ సందర్భంగా ఏపీ కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు,61వ వార్డు కాంగ్రెస్‌పార్టీ కార్పొరేటర్ అభ్యర్ధిని మహ్మద్ రజియాబేగం మాట్లాడుతూ సుబ్బిరామిరెడ్డి కళాపీఠం ద్వారా సేవా కార్యక్రమాల నిర్వహించి విశాఖ ప్రజల హృదయాలలో నిలిచిన మహావ్యక్తి అని కొనియాడారు. ఉత్తరాది,దక్షిణాది సినీ పరిశ్రమలకుచెందిన నటులందరికీ కళాత్మక సేవలను అందించి, ట్రస్టుద్వారా వారికి లైఫ్‌టైం ఏఛీవ్‌మెంట్స్ పేరుతో ప్రతీ ఏడాది నగదు ప్రోత్సహకాలను అందిస్తూ, బిరుదులు, సన్మానాలు, సత్కారాలు చేసి కళాబంధుగా నిలిచిన కళాత్మక వ్యక్తి సుబ్బిరామిరెడ్డి అని అన్నారు. దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రతీ ఏడాది మహాశివరాత్రి సంధర్భంగా విశాఖ బీచ్‌లో వేదపండితులు, ఆద్యాత్మిక గురువుల పర్యవేక్షణలో వేదమంత్రాల సాక్షిగా కోటి లింగాలకు శివార్చన, రుధ్రాభిషేకం, క్షీరాభిషేకం చేసిన ఆధ్యాత్మికవేత్త సుబ్బిరామిరెడ్డి అనిఅన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున లోక్‌సభ, రాజ్యసభ సభ్యులుగా ఏఐసిసి సభ్యులుగా ఉంటూ, అధిష్టానానికి అత్యంత ఆప్తుడుగా కొనసాగుతూ ఇటు రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే తనకంటూ ప్రత్యేకతను ఏర్పాటు చేసుకున్న, కరుడుగట్టిన కాంగ్రెస్ వాది సుబ్బిరామిరెడ్డి అనిఅన్నారు. పదవితో పనిలేకున్న తన స్వచ్ఛంద సంస్థ అయిన సుబ్బిరామిరెడ్డి కళాపీఠం ద్వారా ఎన్నో ఏళ్ళుగా అన్ని రంగాలకు చెందిన వారికి సేవాకార్యక్రమాలతో అందించారని అన్నారు. అంతేకాకుండా మారుమూల గ్రామాలకు మంచినీటి ట్యాంక్‌ల ద్వారా విశాఖ వాసులకు దాహార్తి తీర్చేన అపరభగీరధుడని అన్నారు. బడుగుబలహీనవర్గాలకు వైద్యసేవలతోపాటు, ఆర్ధికంగా ఆదుకుంటూ బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన మహామనిషి సుబ్బిరామిరెడ్డి అని అన్నారు. అవకాశం ఉన్నా రాజకీయంగా తను నమ్ముకున్న పార్టీవైపే ఉంటూ ఈ తరం రాజకీయ నాయకులకే ఆదర్శంగా నిలిచిన మహానేత అని అన్నారు. విశాఖకే అంకితమై విశాఖప్రజల వెన్నంటి ఉండి తన వంతు సేవాకార్యక్రమాలను అందించడం విశాఖ వాసుల అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అటువంటి నాయకుల ఆశయాలకు అనుగుణంగా మనమందరం నడవాలని కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలని, అధిష్టానం ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికలలో విజయం దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బిరామిరెడ్డి కళాపీఠం సభ్యులు, భాషా, హరినాధ్, పశ్చిమ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, 62వ వార్డు కాంగ్రెస్‌పార్టీ కార్పొరేటర్ అభ్యర్ధి సురిపల్లి మరియాదాస్, 40,60,61,59,58వ వార్డుల కాంగ్రెస్‌పార్టీ కార్పొరేటర్ అభ్యర్ధులు దేవుపల్లి సుశీల, సోముహనురాజ్, ఎం.డి.షబ్నం, ప్రసంగి చందన, యూత్ కాంగ్రెస్ పశ్చిమ ప్రెసిడెంట్ సుశీల్‌కుమార్‌రాయ్, సిటీ యూత్ కాంగ్రెస్‌పార్టీ జనరల్ సెక్రటరీ మహ్మద్ అష్రాఫ్ షరీఫ్, 60వార్డు కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు దాకారపు నూకరాజు, 61వ వార్డుయూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముప్పూరి మహేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ రహదారి భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్-1 ఎం. వేణుగోపాల్ రెడ్డి**



విశాఖపట్నం : జాతీయ రహదారి భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆనందపురం, అనకాపల్లి 6 లైన్ల జాతీయ రహదారి భూ సేకరణకు సంబంధించి అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు చేసిన భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు చేసింది లేనిది అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ సమస్యలపైన, జాతీయ రహదారి ప్రగతిపైన ప్రత్యేక ఉప కలెక్టర్ (ఎన్.హెచ్.16) ఎం. సూర్యకళ, తహసిల్థార్లతో చర్చించారు. భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరక్టర్, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ సేకరణ ఎన్.హెచ్.16) ఎం.సూర్యకళ, సబ్బవరం, అనకాపల్లి, ఆనందపురం మండలాల తహసిల్థార్లు, తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్బంధంలో మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



కంచరపాలెం : ఆంధ్ర ప్రదేశ్ బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు లుపు శుక్రవారం అమలాపురం- అంతర్వేది కార్యక్రమంలో పాల్గొనడానికి బయలుదేరనున్న మాజీ ఎమ్మెల్యే, ఫ్లోర్ లీడర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు కుమార్ రాజు గురువారం పోలీస్ వారు సెక్షన్ 151 సి .ఆర్ .పి.సి కింద గృహ నిర్బంధించారు .పోలిస్ వారి చర్యను తీవ్రంగా ఖండించిన విష్ణు కుమార్ రాజు హిందూ ధర్మ రక్షణ కై పోరాడుతున్న నాయకులపై సంఘీభావం తెలపడానికి వెళ్తున్న తనను పోలీసు లు గృహ నిర్భధం చేయడం అన్యాయమన్నారు . రాష్ట్రంలో ప్రజా హక్కులను అణిచివేతకు ఇది నిదర్శమన్నారు. ఈ ప్రభుత్వం వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేసారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com